జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

రంగారెడ్డి మంగళవారం 22 సెప్టెంబర్ 2026 సంపుటి : 17 సంచిక : 83 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com




# చెత్త కోసం పోటీ

త్వరలో ఇంటింటి చెత్త సేకరణ రాంకీ సంస్థకు

ప్రశ్నార్థకంగా 5 వేల కుటుంబాల జీవనోపాధి

వ్యర్థాల కోసం చెత్త ఏరుకునే కార్మికులే కాదు.. కార్పొరేట్ సంస్థ కూడా పోటీ

హైదరాబాద్: వ్యర్థాల కోసం చెత్త ఏరుకునే కార్మికులే కాదు.. కార్పొరేట్ సంస్థ కూడా పోటీ పడుతోంది. స్వచ్ఛత పేరుతో ప్రభుత్వమూ లాభం పొందాలని చూస్తోంది. నగరంలో ఇంటింటి చెత్త సేకరణను ప్రైవేటీకరించే క్రమంలో.. ఎవరికి వారు.. లాభాలను లెక్కలేసుకుంటూ ముందుకెళ్తున్నారు. అందులో కార్మికుల జీవన పోరాటం ప్రధానంగా కనిపిస్తోంది. ఎందుకంటే.. మూడు దశాబ్దాలుగా నగరంలో ఇంటింటి నుంచి చెత్త సేకరిస్తోన్న ప్రత్యేక వ్యవస్థ.. త్వరలో ప్రైవేటు సంస్థ ఆధీనంలోకి వెళ్లనుంది. నగరంలోని మూడు కార్పొరేషన్లు ఆ దిశగా చర్యలు ప్రారంభించాయి.

## క్యూర్ పరిధిలో శేరిలింగంపల్లి ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శ్రీకారం

ఏడాదిలో లక్ష ఇళ్ల నిర్మాణము ప్రభుత్వ లక్ష్యం



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** క్యూర్ పరిధిలో శేరిలింగంపల్లి ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శ్రీకారం,క్యూర్ పరిధిలో ఏడాది లో లక్ష ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం,ఏడాదిలో గృహప్రవేశాలు జరిగేలా ప్రణాళిక,అర్హులైన పేదలకు పారదర్శకంగా లక్కీడిప్ ద్వారా కేటాయింపు.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం విలేజ్ మల్కం చెరువు వెనుక, 2.85 ఎకరాలలో (11,551.24 చ.మీ.) నూతనంగా నిర్మించబోయే ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం కొరకు జరిగిన భూమి పూజ కార్యక్రమంలో గౌరవ హౌసింగ్, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ బోగారపు దయానంద్ గుప్తా,యాదవ కో ఆపరేటివ్ చైర్మన్ రఘునాథ్ యాదవ్,అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి, హౌసింగ్ పి డి నాయక్,ఆర్డీవో శ్రీధర్, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి,తాజా మాజీ కార్పొరేట్లు దొడ్ల వెంకటేశ్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్, నార్నె శ్రీనివాస రావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... పేదల సొంతింటి కల సాకారానికి శిలాఫలకం నేడు పడబోతోంది. అని, నేడు పేదవాడి పండుగ దినం అని పేదలకోసం అత్యంత ఖరీదైన ఈ ప్రాంతంలో నిర్మించబోయే ఇందిరమ్మ టవర్స్ మన ప్రియతమ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా భూమిపూజ చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని, ఒక ఏడాదిలో పూర్తి చేయాలని తలపెట్టిన ఈ ప్రాజెక్టు లో ఫేజ్ 1 కింద 480,ఫేజ్ 2 కింద 680 ఇళ్ళు నిర్మించనున్నారు అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం హైదరాబాద్ గృహ నిర్మాణ రంగంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది.

## తాండూరు ప్రజలంటే ఎంతో గౌరవం

ఇచ్చిన మాట ప్రకారం బాధిత రైతులకు నష్టపరిహారం

57 మంది బాధితులకు రూ.14 లక్షల మేర చెక్కుల పంపిణీ

రైతులు, ప్రజలకు అండగా ఉంటాం

చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



## ప్రపంచంపై భారత్ విద్యా నిర్ణయాల ప్రభావం



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** భారతదేశ విస్తృతి, వైవిధ్యం దృష్ట్యా ఇక్కడ విద్యా రంగంలో తీసుకునే నిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా పెను ప్రభావం చూపుతాయని ఇంటర్నేషనల్ బాక్యూలరేట్ (ఐబీ) డైరెక్టర్ జనరల్ ఒల్లీ-పెక్కా హైనోనెన్ తెలిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ దగ్గర, కుర్మలగూడ, హార్డ్‌వేర్ పార్క్ వద్ద ఉన్న అగా ఖాన్ అకాడమీ హైదరాబాద్ లో హద్దులు దాటిన అభ్యసనం పరస్పర అనుసంధానిత ప్రపంచం కోసం విద్య అనే ఇతివృత్తంతో ఐబీ మంథన్ 2026 నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెరుగైన సమాజాన్ని తీర్చిదిద్దేందుకు అవసరమైన విద్యా పునాదులు, జిజ్ఞాస,విచక్షణ,పరిస్థితులకు అనుగుణంగా మారే తత్వం,బాధ్యతాయుత దృక్పథాన్ని ఇక్కడి యువతలో నింపేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు .ప్రపంచంతో ఎలా మమేకం కావాలో తెలుసుకుంటూ ,సమాజం, ప్రాంతం, దేశం గురించి తెలుసుకోవడంలో ఎంతో విలువ ఉందన్నారు.

# నవ్యకవితకు వెలుగు రేఖ,

**ఆధునిక తెలుగు సాహిత్య యుగకర్త,తెలుగుజాతి వెలుగురేఖ గురజాడ**






**ఉప్పల్,సెప్టెంబర్ 21, ప్రజాజ్యోతి :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ తెలుగు విభాగం పక్షాన మహాకవి గురజాడ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా విశ్రాంత గ్రంథాలయ అధికారి, తెలుగు పాఠ్యపుస్తక రూపకర్త, భాషా అభ్యసన శిక్షకులు షేక్ బడేసాహెబ్ విచ్చేయగా తెలుగు సహాయా చార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అని పలికిన గురజాడ గారి మాటలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమనీసమాజం కోసం ఆలోచించాలనీ, మార్పు కోసం ముందడుగు వేయాలనీ గురజాడ ఆశయాలను ఆచరించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. ముఖ్య అతిథి షేక్ బడేసాహెబ్ మాట్లాడుతూ తెలుగుజాతి వెలుగురేఖ గురజాడ అని పేర్కొన్నారు. దేశమును ప్రేమించుమన్నా అనే దేశభక్తి గీతం ప్రపంచమానవాళి కర్తవ్య గీతంగా కీర్తిస్తూ విశ్వకవి గురజాడ అడుగుజాడ మనకు వెలుగుజాడ అన్నారు. ఆధునిక తెలుగు సాహిత్య యుగకర్త నవ్యకవితకు వెలుగు రేఖగురజాడ అనీ, వ్యవహారిక భాషలో కన్యాశుల్కం అనే అపూర్వ, అద్భుత నాటకాన్ని సృష్టించిన స్రష్ట మహాకవి గురజాడ అని తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ కీర్తించారు. సంఘసంస్కరణే లక్ష్యంగా పుత్తడిబొమ్మ పూర్ణమ్మ, కన్యక వంటి ఖండకావ్యాలను, ముత్యాలుసరాలనే నూతన ఛందస్సు సృష్టికర్తగా, తొలితెలుగు ఆధునిక కథ దిద్దుబాటు కథానికా రచయిత గా గురజాడ చిరస్మరణీయు డని తెలియజేశారు. గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించడంతో ప్రారంభమైన కార్యక్రమం, ముఖ్య అతిథి ఘనసన్మానంతో ముగిసింది. కార్యక్రమంలో విద్యావిషయ సమన్వయ కర్త కె.గీత తెలుగు ద్వితీయ భాష విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయంలో రెండు లడ్డుల ను దక్కించుకున్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి :**చిల్కానగర్ డివిజన్ మాజీకార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బీరప్ప గడ్డ డివిజన్లోని ధర్మపురి కాలనీ శిరిడి సాయిబాబా ఆలయంలో వినాయకునినవరాత్రులు పూజించిన పవిత్రమైన లడ్డు వేలం పాటలో 10 కేజీల లడ్డుని 1 లక్ష 5 వేల రూపాయల వేలం పాటలో చేజెక్కించుకున్నారు అదే కాకుండా 51 రూపాయల తో లక్కీ డ్రా కూపన్ల ద్వారా సుమారు 600 మంది కూపన్లు వేశారు,ఆ లక్కీ డ్రా లో కూడా మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కు ఐదు కిలోల లడ్డూ లక్కీ డ్రా లో రావడం నిజంగా చాలా అదృష్టమని ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు అన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా 10 కిలోల లడ్డుని బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కి ఐదు కిలోల లడ్డుని మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ కు కమిటీ సభ్యుల సమక్షంలో ఎమ్మెల్యే అందజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో తొమ్మిది రోజులు పవిత్రంగా పూజలు అందుకున్న పవిత్రమైన లడ్డుని రెండుసార్లు మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దంపతులకు దక్కడం నిజంగా కూడా చాలా అదృష్టమని,ఇది ఎంతో శుభ సూచకమని ఎమ్మెల్యే అన్నారు. వారు కార్పొరేటర్ గా ప్రజలలో అనునిత్యం ఉంటూ ప్రజాసేవలో నిమగ్నమై ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని వారినీ అభినందిస్తూ, వారికి ఎల్లప్పుడూ ఆ విగ్నేశ్వరుడి ఆశీస్సులు ఉంటాయని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ కూడా ఆ విఘ్నేశ్వరులు ఆశీస్సులు ఉండాలని కొని ఆడారు. అనంతరం వినాయకుని నిమర్జనం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆటపాటలతో స్టెప్పులు వేశారు. కార్యక్రమం లో ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి ఉపాధ్యక్షులు మాణిక్ ప్రభు, భాస్కర్ రెడ్డి శ్రీనివాసరెడ్డి కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాచారం సర్కిల్ కు మరోసారి భారీగా నిధులు మంజూరు

**ఉప్పల్,సెప్టెంబర్ 21,ప్రజా జ్యోతి:** అభివృద్ధి పనులకు రూ. 3.76 కోట్ల నిధులు కేటాయింపు )కాలనీవాసులకు నిధులు మంజూరు పత్రాలను అందజేసిన పరమేశ్వర్ రెడ్డి, నాచారం సర్కిల్ కు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మరోసారి భారీగా నిధులను మంజూరు చేయించారు. నాడు నాచారంను కొత్త సర్కిల్ గా ఏర్పాటు చేయడంలోనూ పరమేశ్వర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. నేడు సర్కిల్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి ప్రత్యేక ఫోకస్ పెట్టి కావాల్సిన నిధులను మంజూరు చేయిస్తున్నారు.సర్కిల్ పరిధి లోని కాలనీల అభివృద్ధికి రూ.3.76 కోట్ల నిధులను మంజూరు చేయించారు. వివిధ డిజైన్ల పరిధిలోని కాలనీల వాసులకు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులకు పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరు పత్రాలను అందజేశారు.?? (1)

వార్డ్ 18 శక్తి సాయి నగర్ డివిజన్

చాణిక్యపురి కాలనీ, దత్తాత్రేయ కాలనీ పార్క్ అభివృద్ధి పనులకు రూ. 60 లక్షల నిధులు మంజూరు.

బాబా నగర్, దత్తాత్రేయ నగర్ లో సీసీ రోడ్ పనులకు రూ.24.50 లక్షలు మంజూరు.

(2) వార్డ్ 19 హెచ్ బి కాలనీ డివిజన్.

అశోక్ నగర్ లో సీసీ రోడ్ నిర్మాణ పనులకు రూ.28. లక్షలు మంజూరు.

(3).వార్డ్ 20 మల్లాపూర్ డివిజన్



1.న్యూ భవాని నగర్ లో శ్రీనివాస కిరణాషాప్ లైన్ లో సీసీ రోడ్ నిర్మాణ పనులకు రూ.17.80 లక్షలు మంజూరు. 1. భవాని నగర్ ఇంటి నెంబర్లు 3-2-63/2/జూ (64) నుండి 3-11-107/3 సీసీ రోడ్ నిర్మాణ పనులకు రూ.24.60 లక్షలు మంజూరు.2. ఎస్ వి నగర్ బస్తీ దవాఖానా లైన్ లో సీసీ రోడ్ నిర్మాణ పనులకు రూ.14.80 లక్షలు మంజూరు.3. న్యూ భవాని నగర్ లో ఇంటి నెంబర్లు 3-2-63/2/260. 259. నుండి 3-1-16/125. వరకు రూ.21. 80 లక్షలు మంజూరు .4).వార్డ్ 21 నాచారం డివిజన్ 1. రామ్ రెడ్డి నగర్ కాలనీ లో సీసీ రోడ్ నిర్మాణ పనులకు రూ.44.30 లక్షలు మంజూరు. 2. ?హనుమాన్ నగర్, బాబా నగర్ లో సీసీ రోడ్ నిర్మాణ పనులకు రూ.42.80 లక్షలు మంజూరు.

3,నాచారం న్యూ వార్డ్ ఆఫీస్ నుండి భక్త సమాజ్ వరకు సీసీ రోడ్ నిర్మాణ పనులకు రూ.14 .80 లక్షలు మంజూరు.



4 భక్త సమాజ్ నుండి నాచారం ఓల్డ్ విలేజ్ సీడీ ఎస్ వరకు సీసీ రోడ్ నిర్మాణ పనులకు రూ.24. 60 లక్షలు మంజూరు.5.సంస్కృతి హిల్స్ కాలనీలో కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణ పనులకు రూ.44 లక్షలు నిధులు మంజూరు.(5.).వార్డ్ 22 హెచ్ఎంటి డివిజన్

అన్నపూర్ణ కాలనీ, ఐలా లిమిట్ ప్రాంతంలో సీసీ రోడ్ నిర్మాణ పనులకు రూ.14.80 లక్షలు మంజూరు.ఈ కార్యక్రమం లో నాచారం సర్కిల్ లోని డివిజన్ అధ్యక్షులు నుతులకంటి రాజు, జెమిలా భేగం, ఎస్,వి,కిట్టు మహేష్ యాదవ్,సినియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కాప్రా సాయిగౌడ్ శ్రీకాంత్ గౌడ్ ,నెమలి అనిల్ బాలరాజ్ పర్వతాలు ఉపేందర్ రెడ్డివిజయ్ రెడ్డి కిషోర్ మహిళా నాయకులు పాల్గొన్నారు

# ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**వైద్య చికిత్స కోసం వడ్ల సుదర్శన చారికి రూ. 3 లక్షల ఎల్ఓసి అందచేత**

**కొత్తూరు సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్యం చేయించుకోలేని కొత్తూరు మండల ఇన్ముల్ నర్వ గ్రామవాసి వడ్ల సుదర్శన చారికి మెరుగైన చికిత్స నిమిత్తం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆర్థిక సహాయం కోరగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రూ. 3 లక్షల విలువైన ఎల్ఓసి పత్రాన్ని మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అజయ్ నాయక్,తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బాల్ రాజ్,నాయకులు

ఇంద్ర సేన రెడ్డి,కే.కుమార్, కే.నర్సిమ,శివ చారి తదితరులు పాల్గొన్నారు.



# కొత్తూరులో మహావీర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**హాజరైన మాజీ ఎంపీపీ జాండగూడెం గోపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్**

**కొత్తూరు సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డు లో మహావీర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ ఎంపీపీ జాండగూడెం గోపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, మాజీ ఎంపీటీసీ నాగరాజు చారి, కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి నరసింహ,రవీందర్ యాదవ్,భార్గవ్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్,వేణుగోపాల్ చారి, కొండారెడ్డి సుమన్,నరసింహ గౌడ్,మహావీర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2న ఆరెకటిక సంఘం అధ్యక్ష ఎన్నికలు

**నలుగురు అభ్యర్థులను ప్రకటించిన ఎన్నికల కమిటీ**



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక సంఘం అధ్యక్ష ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల కమిటీ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధ్యక్ష ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 2న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కర్మన్ఘాట్ లోని చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను వెల్లడించారు. అధ్యక్ష పదవికి మొత్తం నలుగురు అభ్యర్థులు నేతికార్ రవికుమార్(కాగడా), జమాల్ పూర్ బందులాల్(ఆవు దూడ), గజిబిన్ కార్ సురేష్లాల్(బస్సు), గజిబిన్ కార్ బన్నిలాల్(కెమెరా) గుర్తులతో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. సంఘానికి సంబంధించిన ఓటర్లు ఎన్నికల రోజున నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రానికి హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఇతర పూర్తి వివరాల కోసం ఫోన్ : 9494365428 నంబర్ను సంప్రదించాన్నారు.

# ప్రజాసేవలో నేటి తరానికి కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి



**షాద్నగర్, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):** కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని షాద్నగర్ పట్టణంలో పద్మశాలి సంఘం, కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన ఆయన త్యాగం, నిబద్ధత, ప్రజాసేవ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం బాపూజీ చేసిన కృషిని ఎప్పటికీ మరువలేమని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, షాద్నగర్ తాలూకా తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మూలే జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, కన్వీనర్ నక్క బాల్రాజ్ యాదవ్, హెల్త్ మోటివేటర్ జక్కుల శ్రీనివాస్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, వి. రామారావు, మందారం నరసింహులు, ట్రెజరర్ గోర్ల రాము, జంగయ్య, బాలస్వామి, బి. నర్సింలు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, ముబారక్, దర్శన్, కౌన్సిలర్లు బచ్చలి నరేష్, జమాల్పూర్ చందు, ఖదీర్, హాజిపల్లి సర్పంచ్ కుమార్, వార్డు మెంబర్ విష్ణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్లో ప్రీమియం క్వార్ట్జ్కు పెరుగుతున్న డిమాండ్




**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** లగ్జరీ హౌసింగ్ మార్కెట్ విస్తరణతో హైదరాబాద్లో ప్రీమియం క్వార్ట్జ్ సర్ఫేస్లకు డిమాండ్ పెరుగుతోందని స్పెక్టా వ్యవస్థాపకుడు అంకిత్ జైన్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 2025-26లో రూ.10 కోట్లకు పైబడిన గృహాల విభాగంలో రూ.8,562 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయని తెలిపారు. డిజైన్ డెమోక్రసీ 2026లో సంస్థ 'క్రెస్ట్ కలెక్షన్'ను ప్రదర్శించిందని పేర్కొన్నారు. భారత దేశపు తొలి సూపర్-జంబో, అల్ట్రా-స్లీక్ 12 ఎంఎం క్వార్ట్జ్ కలెక్షన్గా పేర్కొన్న ఇందులో 9 షేడ్స్ ఉన్నాయని చెప్పారు. కోకాపేటలో రాబోయే ప్రతి 10 లగ్జరీ ప్రాజెక్టుల్లో 4 క్వార్ట్జ్కు ప్రాధాన్యం ఇస్తున్నాయని తెలిపారు.

# పదోన్నతితో శ్యామ్‌కుమార్‌కు బదిలీ

వికారాబాద్ రేంజ్ ఇన్‌చార్జ్ గా నాగేశ్వర్‌రావు బాధ్యతలు



వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి): వికారాబాద్ అటవీ రేంజ్‌లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన కె. శ్యామ్‌కుమార్ పదోన్నతి పొంది అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (ఏసీఎఫ్)గా హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. 2024 జూలై 10 నుంచి వికారాబాద్ రేంజ్‌లో విధులు నిర్వహించిన ఆయన అటవీ సంరక్షణ, అభివృద్ధి, వన్యప్రాణుల పరిరక్షణలో విశేష సేవలు అందించారు. ఆయన స్థానంలో జిల్లా అటవీశాఖ అధికారి విశాల్ బత్తుల ఆదేశాల మేరకు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పి. నాగేశ్వర్‌రావు సోమవారం వికారాబాద్ ఇన్‌చార్జ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వికారాబాద్ రేంజ్ అటవీశాఖ సిబ్బంది శ్యామ్‌కుమార్‌ను అభినందించి, ఆయన భవిష్యత్ సేవలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# వినాయకుడి సన్నిధిలో సిరాజుద్దీన్ అన్నదానం.. మత సామరస్యానికి ప్రతీక

చంద్రన్‌పల్లిలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**మోమిన్ పేట్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట్ మండల పరిధిలోని చంద్రన్‌పల్లి గ్రామంలో మత సామరస్యానికి ప్రతీకగా కాంగ్రెస్ పార్టీ డీసీసీ జనరల్ సెక్రెటరీ వారాల సిరాజుద్దీన్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ మందిరం సమీపంలోని వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పాల్గొన్న ఈ కార్యక్రమం గ్రామంలో సోదరభావం, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ శివకుమార్, ఉపసర్పంచ్ వెంకట్, వినాయక మండపం పెద్దలు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మల్లయ్య, ప్రభాకర్ రెడ్డి, నర్సింలు, ఏజాస్ పటేల్, అఫ్సర్, హాజీ, హాశం, తాజ్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లో పలు గణనాథులను దర్శించుకున్న ఆకారపు అరుణ్ పటేల్

ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 21,ప్రజా జ్యోతి** : ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో ఆకారపు అరుణ్ పటేల్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డితో కలిసి పలు గణనాథులను దర్శనం చేసుకోవడం జరిగింది. రామ్ రెడ్డి నగర్,వాసవి నగర్, బాలకృష్ణ నగర్,రామ్ శంకర్ నగర్, కామాక్షి పురం నవీన్ వెంకట్ రెడ్డి నగర్,లక్ష్మీ శ్రీకాంత్ నగర్ ల వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాల ను సందర్శించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు కాలనీలలోని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గ్లోబల్ పీస్ అవార్డు-26కు ప్రొ.సూర్య ధనంజయ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** : అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా కోటిలోని యూనివర్సిటీలో తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమంలో చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్, విద్యావేత్త, సాహితీవేత్త ప్రొ.సూర్య ధనంజయ్ కు గ్లోబల్ పీస్ అవార్డు-2026 ప్రదానం చేశారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ అవార్డు ఎంపికను ప్రకటించారు. సూర్య ధనంజయ్ శాంతి, మత సామరస్యంపై మాట్లాడగా, రిజిస్ట్రార్ మల్లేశం గాంధీజీ పోరాటం, త్యాగాలను అధ్యయనం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డా.విజయలక్ష్మి, డా.లోక పావని, డా.ప్రేమలత, డా.శశికళ, ప్రొ.కృష్ణాజీరావు, లయన్ ప్రేమ్ చంద్ జైన్, సూర్య బిచ్చుకారి, జి.వేణుగోపాల్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# కీసర డివిజన్--1 కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తటాకం లక్ష్మణ్ శర్మ



**కీసర/సెప్టెంబర్/21 ప్రజా జ్యోతి** కీసర డివిజన్--1 కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తటాకం లక్ష్మణ్ శర్మను నియమించారు. తనపై పూర్తి నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అలాగే కీసర డివిజన్--1 అధ్యక్షులు రామిడి స్వప్న విజయ్ రెడ్డికి తటాకం లక్ష్మణ్ శర్మ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తటాకం లక్ష్మణ్ శర్మ పేర్కొన్నారు.

# తెలంగాణ అంబేద్కర్ రాష్ట్ర సంఘం సమీక్షా సమావేశం.



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)** తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర సమీక్షా సమావేశం సోమవారం మధ్యాహ్నం 2:00 గంటలకు హయత్ నగర్ లో తెలంగాణ అంబేద్కర్ రాష్ట్ర అధ్యక్షులు వెల్మకంటి దయాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పారంద స్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాబోయే రోజుల్లో అంబేద్కర్ సంఘాలు సమాజం పట్ల ఎంతో బాధ్యత కలిగి ఉండాలని పలువురు కోరడం జరిగింది.ఇంతకు ముందు రాష్ట్రం లో అంబేద్కర్ సంఘాలు చేసినటువంటి కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని మున్ముందు ఏ విధంగా ముందుకెళ్లాలి అనే విషయాలను పూర్తి స్థాయిలో చర్చించడం జరిగిందని.ఎస్సి, ఎస్టి,బిసి,మైనార్టీ, బడుగుబలహీన వర్గాల సమస్యలను గుర్తించాలని,రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పించాలని, అంబేద్కర్ జయంతి, వర్ధంతులు, రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని,అదేవిధంగా ప్రతి జిల్లా లో కమిటీలు వేసి వివిధ మండలాల లో మరియు గ్రామ స్థాయిలో కూడ కమిటీలు వేయడం జరుగుతుందని,దళితులు, బలహీన వర్గాలకు చేరాల్సిన పథకాల గూర్చి పోరాడుతామని, సమాజంలో ఆర్థిక అసమానలతో కొట్టుమిట్టాడుతున్న పేదవారికి ప్రభుత్వాల నుండి సంక్షేమ పథకాలను అందించడంలో ముందుంటామని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దయాకర్, గౌరవ అధ్యక్షులు పోతరాజు లాలయ్య, జన్ను నరసయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూముల సదానందం, అధికార ప్రతినిధి ఇసంపల్లి రమేష్, కార్యదర్శులు గాజుల చందర్, జెనిగ రమేష్ లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్ను తామస్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గొర్రె థామస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవీ స్వీకారోత్సవం





**యాలాల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** యాలాల ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం (గొూజా) నూతన చైర్మన్ అనిల్ కుమార్ , వైస్ చైర్మన్ బుర్నాపురి నర్సింలుమరియు పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్, అమర్నాథ్ రెడ్డి, ఆశప్ప, శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, పద్మమ్మ, మోహన్ నాయక్, అనంతమ్మ, వీరప్ప అమృతప్ప పదవీ స్వీకారోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మాజీ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి బాధ్యతలు అప్పగించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య రాజకీయ నాయకులు, సహకార శాఖ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక రైతులు హాజరై నూతన చైర్మన్‌కు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన పీఏసీఎస్ చైర్మన్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, సొసైటీ ద్వారా రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు, విత్తనాలు అందేలా చూస్తానని మరియు పీఏసీఎస్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

# భక్తిశ్రద్ధలతో సామూహిక మహా హారతి



**అల్వాల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** అల్వాల్ సర్కిల్ సూర్య నగర్ కాలనీ మచ్చ బొల్లారం లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మహిళా విభాగ్ మల్కాజ్‌గిరి అసెంబ్లీ కన్వీనర్ శ్రీమతి కరుణ శ్రీ కందుకూరి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక మహా హారతి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయ చైర్మన్ శ్రీమతి శశికళ, అరుణ జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరై మహా హారతిలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు, అనురాధ దేవి, ఉదయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మికతతో సాగిన సామూహిక మహా హారతి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# సంచార జాతి పిల్లలకు ప్రభుత్వ బడి నిర్మించాలి



హాజీపల్లి శివారులో పాఠశాల కోసం పంచాయతీ తీర్మానం

ఫరూక్‌నగర్: హాజీపల్లి గ్రామ శివారులో నివసిస్తున్న సంచార జాతుల పిల్లల కోసం ప్రభుత్వ పాఠశాలను నిర్మించాలని గ్రామపంచాయతీ తీర్మానం చేసింది. సర్పంచ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ తీర్మాన ప్రతిని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అందజేశారు.

గ్రామ శివారులో పాఠశాల లేకపోవడంతో చిన్నారులు విద్యకు దూరమవుతున్నారని గ్రామస్థులు తెలిపారు. పిల్లలకు సమీపంలోనే విద్య అందుబాటులోకి వచ్చేలా పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ బడి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు విష్ణు, సుదర్శన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, రాము, జంగయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

హాజరైన కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి,జండగూడెం సుదర్శన్ గౌడ్



**కొత్తూరు సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీ రైల్వే స్టేషన్ వద్ద చైతన్య వినాయక మండపానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి,జండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన ప్రభు నేతాజీ యూత్ సభ్యులు తుప్పర రవీందర్,గాలిగాని శేఖర్, మహేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి వ్యక్తి దైవ చింతనను అలవర్చుకోవాలన్నారు.ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయి ఇంతకన్నా మానవత్వం, దైవత్వం మరెక్కడ లేదన్నారు. ప్రతి ఒక్కరూ మరొకరికి సహాయపడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్, నాయకులు ఎర్రవెల్లి నాగరాజు చారి,కర్రోళ్ల సురేందర్, అమడపురం రణధీర్ గౌడ్, చైతన్య యూత్ ప్రెసిడెంట్ కర్రోల్ల లక్ష్మయ్య,సభ్యులు తుప్పర రమేష్,జోగు బాలరాజ్,తుప్పర గణేష్, తుప్పర శంకర్,గాలిగాని వెంకటయ్య,జోగు అంజయ్య,కరోళ్ల రవి,కసిగానీ యాదయ్య,కరాటే నరసింహ,మల్లేష్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ శ్రీనగర్ కాలనీ భవాని నగర్ కాలనీ లో ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి:** రామంతాపూర్ డివిజన్ లోని శ్రీనగర్ కాలనీ భవాని నగర్ లో ఏఈ శ్వేతా శ్రీ తో కలిసి ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి,ఈ కార్యక్రమము లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి ,గంధం నాగేశ్వరరావు ,సురం శంకర్ చాంద్ పాషా, జహంగీర్ ,కొప్పు నర్సింగ్ రావు ,బొసాని పవన్, ఆనంద్,సాగర్,మద్దూరి శ్రీనివాస్ మందపాటి శ్రీనివాస్ రెడ్డి,చేగురి శ్రీను,దండుసంతోష్, బాలరాజు, కన్నీ,నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం

**ప్రజావాణి లో 17 దరఖాస్తులు స్వీకరించిన మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్**




**ఉప్పల్,సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి వేగవంత మైన పరిష్కారాలు అందించేం దుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలను కమిషనర్‌కు నేరుగా వివరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన కమిషనర్, సంబంధిత శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని, ప్రజల సమస్య లను నిర్ణీత సమయంలో పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మొత్తం 17 దరఖాస్తులు

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 17 దరఖాస్తులు అందాయి.

టౌన్ ప్లానింగ్ -- 9
ఇంజినీరింగ్ -- 2
ఎలక్ట్రికల్ -- 2
ఎస్టేట్స్ -- 1
అర్బన్ బయోడైవర్సిటీ (యు బి డి) -- 1
శానిటేషన్ -- 1
హెల్త్ -- 1

అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత విభాగాలకు పంపించి, సమస్య స్వభావాన్ని బట్టి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులపై కేవలం స్వీకరణతోనే పరిమితం కాకుండా, తదుపరి చర్యలు, పరిష్కార స్థితి ఫాలోఅప్‌పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి నేరుగా తీసుకువచ్చేలా ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతమైన వేదికగా వినియోగించుకోవాలని, ప్రతి దరఖాస్తును బాధ్యతతో పరిశీలించి ప్రజలకు సాధ్యమై నంత త్వరగా పరిష్కారం అందించేలా శాఖల మధ్య సమన్వయం కొనసాగించాలని కమిషనర్ పేర్కొన్నారు.ప్రజల మాట వినడం,సమస్యను గుర్తించడం,బాధ్యతతో స్పందించడం, పరిష్కారాన్ని అందించడం అనే విధానంతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు మరింత పారదర్శకమైన, స్పందించే పౌర సేవలను అందించేందుకు కృషి చేస్తోంది.

# తాండూరు ప్రజలంటే ఎంతో గౌరవం

**ఇచ్చిన మాట ప్రకారం బాధిత రైతులకు నష్టపరిహారం**

**57 మంది బాధితులకు రూ.14 లక్షల మేర చెక్కుల పంపిణీ**

**రైతులు, ప్రజలకు అండగా ఉంటాం**

**చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,**

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**



**తాండూరు, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి:**–తాండూరు ప్రజలంటే తనకు ఎంతో గౌరవమని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా వారి పక్షాన నిలబడి పరిష్కారానికి కృషి చేస్తామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం రోజు తెలంగాణ కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ని చెట్టినాడు సిమెంట్ కర్మాగారంలో సంగెం కలాన్ (రైతులు) బాధితులతో స్థానిక కంపెనీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ నిర్వాహకులు,స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా గుర్తించిన సుమారు 57 మంది రైతులు, నివాస ప్రాంత బాధితులకు 14 లక్షల మేరకు నష్టపరిహారం అందించే విధంగా స్థానిక సర్పంచ్ కామిని మీనాక్షి అనిల్ సమక్షంలో చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది సంగెంకలాన్ గ్రామంలో కురిసిన అకాల వర్షాల కారణంగా రైల్వే ట్రాక్ కింద నుంచి ప్రవహించే బ్యాక్‌వాటర్ అధికంగా రావడంతో అక్కడి రైతుల పంట పొలాలు, నివాస ప్రాంతాల్లోకి నీరు చేరి రైతులు, గ్రామ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు. బాధితులు అందరిని కూడా ఆదుకుంటామని అప్పట్లో

ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నామన్నారు. తెలంగాణ--కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో కొనసాగుతున్న చెట్టినాడు సిమెంట్ కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపినట్లు తెలిపారు. కంపెనీ సహకారంతో పంట నష్టపోయిన రైతులు, నివాస ప్రాంతాల్లో నష్టం జరిగిన ప్రజలకు ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు.

57 మంది బాధితులకు రూ 14 లక్షల మేరకు చెక్కులను అందజేశామని చెప్పారు.

అకాల వర్షాలతో వాగులో ప్రవహించే వరద నీళ్లు అధికంగా రావడం మూలంగా బ్యాక్‌వాటర్ పెరిగి అలా పంటలు దెబ్బతిన్న రైతులతో పాటు నివాస ప్రాంతాల్లోని ప్రజలకు నష్టం జరిగిందన్నారు. నష్టపోయిన బాధితులను గుర్తించి వారికి పరిహారం అందజేసినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు కొంతైనా ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు నాయకులు పేర్కొన్నారు. రైతులకు, ప్రజలకు అన్నివేళలాల అండగా ఉంటామని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భరోసా కల్పించారు. తాండూరు ప్రాంత ప్రజల సమస్యలపై తనకు ప్రత్యేక శ్రద్ధ ఉందని, ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైతుల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు, ప్రజలు నష్టపోయినప్పుడు వారికి సాధ్యమైనంత మేర అండగా నిలవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. సంగెంకలాన్ బాధితులకు ఇచ్చిన హామీ మేరకు పరిహారం అందించేందుకు సహకరించిన చెట్టినాడు సిమెంట్ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

**బాధితుల్లో భరోసా**

చాలా కాలంగా తమకు జరిగిన నష్టానికి పరిహారం కోసం ఎదురుచూస్తున్న బాధితులకు సోమవారం చెక్కులు అందడంతో కొంత ఊరట లభించింది. తమ సమస్యను గుర్తించి పరిహారం అందేలా చర్యలు తీసుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వర్షాకాలంలో రైల్వే ట్రాక్ కింద నుంచి వచ్చే బ్యాక్‌వాటర్ వల్ల గ్రామానికి, పంట పొలాలకు నష్టం కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, డిసిజిబి మాజీ వైస్ చైర్మన్ రవి గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు యు రమేష్ కుమార్, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరణ్ కోట్ సర్పంచ్ రాజ్కుమార్, బిఆర్ఎస్ పార్టీ తాండూర్ మండలం మాజీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ళ బాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్ట్ రాజు రెడ్డి,సంజీవరెడ్డి, శ్రీనివాస్, హర్షవర్ధన్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి,కోతి గోపాల్,పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో స్వశక్తిగా ఎదగాలి.! ఎమ్మెల్సీ

**పిఎంఈజిపి పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి**

**డిజిటల్ ఆన్లైన్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి**

**పట్నంలో నూతన ఈషా డిజిటల్ సేవా ఆన్ లైన్ సర్వీస్ సెంటర్**

**ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోవాలి**




**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి:** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్థాయి నుండి ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఏవీఎన్.రెడ్డి అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని ఎంబిఆర్ నగర్లో, చెరుకూరి జంగయ్య, కేంద్ర ప్రభుత్వం అందించిన పిఎంఈజిపి పథకం కింద నూతనంగా ఏర్పాటు చేసిన, ఈషా డిజిటల్ సేవా ఆన్ లైన్ సర్వీస్ సెంటర్ను, ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను యువత అందిపుచ్చుకోవాలని ఆయన అన్నారు. స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. డిజిటల్ సేవల వల్ల మనం చెల్లించే ప్రతి పైసాకు లెక్క ఉంటుందని, అక్రమ లావాదేవీలకు అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించే విధంగా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు. పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతోందని, వాటిని ఈషా డిజిటల్ సేవా కేంద్రం ద్వారా సులభంగా పొందవచ్చని తెలిపారు. కేంద్రం పేదల కోసం రెండు లక్షల గృహాలు మంజూరు చేసిందని, సోలార్ విద్యుత్ పథకం, ముద్ర లోన్స్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, రైతులకు ఫసల్ భీమా యోజన వంటి పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఆయుష్మాన్ భారత్ వంటి ప్రతిష్టాత్మక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం సరిగా సద్వినియోగం చేసుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు బొక్క నర్సింహా రెడ్డి, బోసుపల్లి ప్రతాప్, కొప్పు బాషా, జక్కా రవీందర్ రెడ్డి, దొండ రమణారెడ్డి, బూడిద నర్సింహా రెడ్డి, ఎన్ను యాదగిరి రెడ్డి, దన్నే బాషయ్య, తాండ్ర రవీందర్, విజయ్ నాయక్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

**సీఎం రిలీఫ్ ఫండ్ పేదలు వినియోగించుకోవాలి**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**ఆరుట్లలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజాప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులు నూకం బాలరాజు, చిందం శ్రీశైలంల ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజురైన, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆరుట్ల గ్రామంలోని లబ్దిదారులకు ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలు తీసుకొచ్చిందని, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, వార్డు సభ్యులు అనంగల్ల జగన్నాదం, ఎండి ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజుగౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, కోరె బాబు తదితరులు పాల్గొన్నారు

# గణపయ్యకు ఘన వీడ్కోలు.. కోలాటాలతో హోరెత్తిన మల్లారెడ్డి గూడ

**ఉట్టి కొట్టే కార్యక్రమంతో భక్తుల సందడి**



**షాబాద్ సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)** మల్లారెడ్డిగూడ గ్రామంలో వినాయక నిమజ్జన వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులు భక్తి, ఉత్సాహాలతో నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. యువత, చిన్నారులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళల కోలాటాలు, భక్తుల సందడితో నిమజ్జన కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిగూడ మాజీ సర్పంచ్ పరిగి శేఖర్ గౌడ్, పరిగి శివలీల, గణేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డిగూడ కురుమ సంఘం అధ్యక్షుడు రంగం ఆంజనేయులు, సాంబార్ మండల శ్రీవాణి భజన మండలి ఉపాధ్యక్షుడు రాపోల్ సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్‌లు వెంకటయ్య, రంగం శ్రీనివాస్, వార్డు సభ్యుడు పేదోడి జంగయ్య, రంగం జ్యోతి, శ్రీకాంత్, రాపోలు రాజేందర్, అమీర్‌పేట రాఘవరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఉదయ్, శ్రీకాంత్ గౌడ్, ఉదయ్ కిరణ్, సాయి గోపాల్, ఆదర్శం, మందుల వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫా 86 ఎం.కె.ఎస్ ఫిట్‌నెస్ స్టూడియోను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి:** చిలుకానగర్ రోడ్, హేమానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ఫా 86 ఎం.కె.ఎస్ ఫిట్‌నెస్ స్టూడియో గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఫిట్‌నెస్ స్టూడియోను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. ఆరోగ్యకరమైన జీవనశైలికి వ్యాయామం ఎంతో అవసరమని, నేటి ఆధునిక జీవన విధానంలో ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. యువతతో పాటు అన్ని వయసుల వారు ఆరోగ్యంపై దృష్టి సారించడం అభినందనీయమన్నారు. ఆల్ఫా 86 ఎం.కె.ఎస్ ఫిట్‌నెస్ స్టూడియోలో ఆధునిక వ్యాయామ పరికరాలు, నిపుణులైన ట్రైనర్లు, పర్సనల్ ట్రైనింగ్, గ్రూప్ సెషన్స్ వంటి సదుపాయాలు అందుబాటు లో ఉండటం అభినంద నీయమన్నారు. ఈ ఫిట్‌నెస్ స్టూడియో ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించడంలో ఉపయోగపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాపోలు లింగస్వామికి బెస్ట్ సోషల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు(2026)

## పదేళ్లుగా ఆర్‌టీఐ అవగాహనతో పాటు, రక్తదాన,సామాజిక సేవలు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 21 (జ్యోతి ప్రభంజనం):** స్వచ్ఛంద రక్తదానం, సామాజిక సేవా కార్యక్రమాల్లో నిరంతరం సేవలందిస్తున్న హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఆర్‌టీఐ కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్, జ్యోతి ప్రభంజనం పత్రిక సంపాదకులు రాపోలు లింగస్వామికి బెస్ట్ సోషల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు--2026 వరించింది.యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరులో భారత్ రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు వరల్డ్ రికార్డ్ బ్లడ్ డోనర్ సంపత్, గౌతమ్ చేతుల మీదుగా రాపోలు లింగస్వామిని ఘనంగా సన్మానించి అవార్డును అందజేశారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో స్వచ్ఛందంగా రక్తదానం చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న రక్తదాతలు, సమాజ సేవకులను గుర్తించి ప్రోత్సహించేందుకు భారత్ రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో సుమారు 200 మంది సేవకులకు వివిధ విభాగాల్లో అవార్డులను అందజేశారు.

**పదేళ్లుగా సేవా కార్యక్రమాలు**

రాపోలు లింగస్వామి గత పదేళ్లుగా స్వచ్ఛందంగా రక్తదానం చేయడంతో పాటు రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు నాలుగు సార్లు రక్తదానం చేసిన ఆయన, ఆర్‌టీఐ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పలు సామాజిక, ప్రజా ప్రయోజన కార్యక్రమాల్లో తనవంతు సేవలను అందిస్తున్నారు. సమాజంలో సామాన్యుల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండేలా తన వృత్తి ద్వారా కూడా సేవలందిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.

**మరింత బాధ్యత పెరిగింది**

అవార్డు అందుకున్న సందర్భంగా రాపోలు లింగస్వామి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి బెస్ట్ సోషల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు--2026తో సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే తన పేరు తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు కావడం, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒకరిగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకోవడం, అనేక అవార్డులు, ప్రశంసా పత్రాలు, సన్మానాలు పొందడం తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చాయని తెలిపారు.తాజాగా భారత్ రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ అందించిన ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. తాను సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినైనా సమాజం కోసం తన వంతు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ రక్తదానం, ఆర్‌టీఐ అవగాహన, ప్రజా సమస్యల పరిష్కారం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాల్లో తన సేవలను కొనసాగిస్తానని రాపోలు లింగస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్, అన్నెపొంగు బాబు, వెగురు, హేమంత్,గ్రామ సర్పంచ్ బీసు రామచంద్రయ్య గౌడ్, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, మబ్బు మహేష్, ప్రొఫెసర్ యతుకుల్, మానసిక వికలాంగుల సంఘం అధ్యక్షురాలు రేణుక, ఆర్‌కే, డాక్టర్ షరీఫ్ అహ్మద్, పైళ్ల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాపోలు లింగస్వామికి అవార్డు అందజేసి ఘనంగా సన్మానించారు.

# గణనాథులను దర్శించుకున్న పరమేశ్వర్ రెడ్డి, కంది శ్రవణ్ రెడ్డి

హబ్సీగూడ, రామంతాపూర్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ల గణేష్ మండపాల వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్ 21, ప్రజాజ్యోతి :** గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హబ్సీగూడ, రామంతాపూర్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లలో ఏర్పాటు చేసిన వివిధ గణనాథులను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి,ముఖ్య అతిథిలు గా విచ్చేసి దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు వారికి శాలువా తో సన్మానించి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్న ప్రసాద వితరణ చేశారు. తొలుత హబ్సీగూడ స్ట్రీట్ నంబర్ 8 లోని శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం, గిరిజన బస్తీ, స్వాతి టిఫిన్స్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం, పరమేశ్వర్ రెడ్డి తో కలిసి రామంతాపూర్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లలోని వివిధ గణేష్ మండపాలను సందర్శించి గణనాథులను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమాల్లో హబ్సీగూడ కాంగ్రెస్ నాయకులు, రామంతాపూర్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నేతలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిలుక నగర్ పరిసరాల్లో పోలీసులు నిఘాను పెంచాలి

కాంగ్రెస్ పార్టీ చిలుకానగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్

పోలీసుల ఆధ్వర్యంలో మర్రిచెట్టు వద్ద సహచరి కార్యక్రమం





**ఉప్పల్,సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి:** చిలుకానగర్ నుంచి మర్రిచెట్టు మీదుగా సర్వే ఆఫ్ ఇండియా వెళ్లే దారి లో రాకపోకలు పెరిగాయని ఆ ప్రాంతమంతా నిర్మానుష ప్రదేశం ఎక్కువగా ఉన్నందున పోలీసులు ఆ రహదారిపై నిఘా వ్యవస్థను పెంచాలని చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ అన్నారు. మర్రిచెట్టు వద్ద నవయుగ యూత్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన భారీ గణేష మండపం వద్ద పోలీసుల ఆధ్వర్యంలో సహచరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమానికి ఏసిపి వెంకట్ రెడ్డి,మహిళా వింగ్ సీఐ విక్రమ్ సింగ్, ఎస్ హెచ్ ఓ రామలింగారెడ్డి, సెక్టార్ ఎస్సై వెంకట్ రామ్ రెడ్డి,మహిళా ఎస్సై సమత హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ మర్రి చెట్టు మీదుగా సర్వే ఆఫ్ ఇండియా వెళ్లే రోడ్డు పొడవున నిర్మానుష ప్రాంతాలు ఎక్కువగా ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, పోలీసులు నిఘా పెంచి భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.కార్యక్రమం అనంతరం నవయుగ యూత్ అసోసియేషన్ సభ్యులు పోలీసు అధికారులను శాలువాలతో సన్మానించి, మొక్కలను అందించారు.ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘం ఉప్పల్ విభాగం అధ్యక్షురాలు అమరేశ్వరి, చిలుక నగర్ డివిజన్ ప్రెసిడెంట్ నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, చిలుక నగర్ విభాగం సహచరీ అయినటువంటి శోభ, అరుణ,స్వాతి జానవి, సమతా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు చిలుకనగర్ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# సీఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి

ప్రజావాణిలో అత్యధికంగా టౌన్ ప్లానింగ్ ఫిర్యాదులే

సైబరాబాద్ మునిపల్ కమిషనర్ జి సృజన




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు,వినతులను నేరుగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 41 ఫిర్యాదులు అందగా, వీటిలో అత్యధికంగా టౌన్ ప్లానింగ్ శాఖకు సంబంధించినవి ఉన్నాయి.శాఖల వారీగా అందిన ఫిర్యాదుల వివరాలు:టౌన్ ప్లానింగ్: 36,ఇంజినీరింగ్: 2,ఎలక్ట్రికల్: 1,ల్యాండ్ అక్విజిషన్: 1,స్పోర్ట్స్: 1,ప్రజావాణిలో అందిన అన్ని వినతులు, ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పరిశీలన కోసం నమోదు చేసి పంపించారు.ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని అర్థం చేసుకుని,నిర్దేశిత గడువులో అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతికి ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీ మరియు ట్రాకింగ్ లింక్ కేటాయించబడుతుంది. దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదు స్థితిని,దానిపై తీసుకుంటున్న చర్యల పురోగతిని తెలుసుకునే అవకాశం ఉంటుంది.ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు సీఎంసీ ప్రజావాణి కార్యక్రమం ఒక ప్రత్యక్ష వేదికగా కొనసాగుతోంది. ఫిర్యాదుల సకాలంలో పరిశీలన,సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు మరియు ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడంపై సీఎంసీ ప్రత్యేక దృష్టి సారిస్తోంది.

# ఎస్కీ లో శిక్షణ కోసం వచ్చిన వారు విజ్ఞానాన్ని పెంచుకోవాలి

హైదరాబాద్ నగర అందాలను కూడా చూడాలి--

ఎస్కి డైరెక్టర్ కల్నల్ హర్ పాల్ సింగ్ గ్రేవల్




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆసియా లోనే ప్రసిద్ధి పొందిన శిక్షణ సంస్థగా గత నాలుగున్నర దశాబ్దాల ప్రభావం కలిగివున్నదని ఆ కాలేజ్ డైరెక్టర్ కల్నల్ హర్ పాల్ సింగ్ గ్రేవల్ అన్నారు.కాలేజ్ లోని మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ,క్వాలిటీ అండ్ ప్రొడక్టివిటీ, పవర్ అండ్ ఎనర్జీ తదితర డివిజన్స్ ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం సోమవారం 21 సెప్టెంబర్, 2026న కాలెజ్ లోని కన్వెన్షన్ సెంటర్ లో డైరెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 140 మంది ఇంజనీర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా యూనిసెఫ్, ఫ్యాన్సా లాంటి అంతర్జాతీయ సంస్థల గుర్తింపు పొందిన సంస్థ నంటూ,ఎస్కీలో శిక్షణ కోసం భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ రోడ్ అండ్ ట్రాన్స్ పోర్ట్, జల్ జీవన్ మిషన్,పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, మధ్య ప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కార్యాలయ తదితర సిబ్బంది శిక్షణ కోసం ఇక్కడికి వస్తుంటారని, విషయం పరిజ్ఞానం వున్న సీనియర్ ఫాకల్టీలచే మూడు నుండి ఐదు రోజులు కొనసాగే అకెడెమిక్,శిక్షణతో.పాటుగా.ఫీల్డ్ విజిట్స్ కూడా ఉంటాయని, సుదూర ప్రాంతాలనుండి శిక్షణ కోసం హైదరాబాద్ వచ్చిన మీరందరూ ఈ శిక్షణలో భాగంగా విజ్ఞానాన్ని పెంచుకోవడంతో పాటుగా నగర అందాలను కూడా.చూడాలన్నారు.హైదరాబాద్,నగర,ప్రాముఖ్యతను కూడా శిక్షకులకు పరిచయం చేస్తూ,ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ఎక్కువగా హైదరాబాద్ లోనే ఉన్నాయని, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లకు కేంద్రమైన హైదరాబాద్ నగరం ముత్యాలకు కూడా ప్రసిద్ధి పొందిన నగరమని, చార్మినార్, గోల్కొండ,లాంటి.పలుచారిత్రక ప్రదేశాలతో పాటుగా రామోజీ లాంటి అంతర్జాతీయప్రసిద్ధి పొందిన సినిమా స్టూడియో లు కూడా హైదరాబాద్ లో ఉన్నాయని కల్నల్ హర్ పాల్ సింగ్ గ్రేవల్ అన్నారు.ఎస్కీ లో పొందే శిక్షణకార్యక్రమాన్ని సమన్వయం చేసుకుంటూ హైదరాబాద్ నగర సుందర ప్రదేశాన్ని కూడా ఆస్వాదించాలని కల్నల్ హర్ పాల్ సింగ్ గ్రేవల్ పార్టిసిపెంట్స్ ను కోరారు.వచ్చే డిశంబర్ లో 41వ ఇండియన్ ఇంజనీరింగ్ కాంగ్రెస్ హైదరాబాద్ లో జరుగుతున్నదని, ఈ సందర్భంగా ప్రచురించబోయే సావనీర్ లో ప్రచురించడం కోసం టెక్నీకల్ పేపర్స్ ను ఆహ్వానిస్తున్నామన్నారు. సమావేశంలో కాలేజ్ చీఫ్ డాక్టర్ పి.రాజారావుతో పాటుగాడాక్టర్ జ్యోతి,డాక్టర్ భరత్,వివిధ శాఖాధిపతులు,పలువురు ఫ్యాకల్టీలు పాల్గొన్నారు.



# అన్నదానం.. మహా పుణ్యకార్యం

ఆకలి తీర్చడమే గొప్ప సేవ

మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి



**చేవెళ్ల, సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):** అన్నదానం మానవత్వానికి ప్రతీకని, ఆకలితో ఉన్నవారి కడుపు నింపడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి అన్నారు. భక్తితో నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు సమాజంలో సేవా భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని 11 వ వార్డు బాలాజీనగర్ కాలనీలో ఏర్పాటుచేసిన గణనాథుని ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కే. శేఖర్--శ్రీలత దంపతులు, వీరేశం--హర్షిత దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ ఫైండ్ల మధుసూదన్‌రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సమత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్నదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచినట్లవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గణనాథుడి ఆశీస్సులతో చేవెళ్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, మంగలి కళ్యాణి యాదగిరి, కృష్ణ నాయక్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, మాజీ సర్పంచులు మధుసూదన్ గుప్తా, వెంకటేష్ గుప్తా, జంగారెడ్డి, లావణ్య శంకర్, జాంగిర్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, రవీందర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దామోదర్‌రెడ్డి, పాటి దామోదర్‌రెడ్డి, భోజిరెడ్డి, జగన్ గౌడ్, ఎన్. శ్రీనివాస్, నడిమొల్ల మహేందర్, తిరుపతి, శ్రీనివాస్, నర్సింలు , అశోక్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మోడల్ స్కూల్ లో ఉచిత హోమియో వైద్య శిబిరం

11వ ఆయుర్వేద దినోత్సవం




**ఉప్పల్,సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి :** 11 వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించు కుని సోమవారం ఉప్పల్ బీరప్పగడ్డ లోని ఉప్పల్ మోడల్ హై స్కూల్ లో ఉచిత హోమియో వైద్యశిబిరాన్ని నిర్వహించడం జరిగింది ప్రిన్సిపాల్ డా, లింగ రాజు మాట్లాడుతూ ప్రజలు ఆయుష్ వైద్యవిధానాల పట్ల అవగాహన పెంచుకుని అవసరం ఉన్నప్పుడు వైద్య సహాయం పొంది ఆరోగ్యం కాపాడుకోవాలని ఉచిత వైద్య హోమియో శిబిరంలో మంచి సలహాలతో పాటు మందులు వాడి రోగాల పట్ల జాగ్రతగా ఉండాలని సూచించారు కార్యక్రమంలో డా, విజయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా పార్థసారథి డిప్యూటీ సూపరింటెండెంట్ డా నోమియా, డా శారద, పీజీ వైద్యవిద్యార్థులు, ఇంటర్న్లు పాల్గొన్నారు సుమారు 150 మంది శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు

# ప్రపంచంపై భారత్ విద్యా నిర్ణయాల ప్రభావం

ఇంటర్నేషనల్ బాక్యూలరేట్ (ఐబీ) డైరెక్టర్ జనరల్ ఒల్లీ–పెక్కా హైనోనెన్

అగా ఖాన్ అకాడమీ హైదరాబాద్ లో 'ఐబీ మంథన్ 2026'




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** భారతదేశ విస్తృతి, వైవిధ్యం దృష్ట్యా ఇక్కడ విద్యా రంగంలో తీసుకునే నిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా పెను ప్రభావం చూపుతాయని ఇంటర్నేషనల్ బాక్యూలరేట్ (ఐబీ) డైరెక్టర్ జనరల్ ఒల్లీ–పెక్కా హైనోనెన్ తెలిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ దగ్గర, కుర్మలగూడ, హార్డ్‌వేర్ పార్క్ వద్ద ఉన్న అగా ఖాన్ అకాడమీ హైదరాబాద్ లో హద్దులు దాటిన అభ్యసనం పరస్పర అనుసంధానిత ప్రపంచం కోసం విద్య అనే ఇతివృత్తంతో ఐబీ మంథన్ 2026 నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెరుగైన సమాజాన్ని తీర్చిదిద్దేందుకు అవసరమైన విద్యా పునాదులు, జిజ్ఞాస,విచక్షణ,పరిస్థితులకు అనుగుణంగా మారే తత్వం,బాధ్యతాయుత దృక్పథాన్ని ఇక్కడి యువతలో నింపేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు .ప్రపంచంతో ఎలా మమేకం కావాలో తెలుసుకుంటూ ,సమాజం, ప్రాంతం, దేశం గురించి తెలుసుకోవడంలో ఎంతో విలువ ఉందన్నారు. భారతదేశంలో ఐబీ కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరగడానికి ఇది కూడా ఒక ముఖ్య కారణమన్నారు.ఇవి విద్యాపరమైన ప్రమాణాలతో పాటు పరిశోధనాత్మక దృక్పథం, విమర్శనాత్మక ఆలోచన,నేర్చుకున్న అంశాలను సరికొత్త పరిస్థితుల్లో అన్వయించే సామర్థ్యాన్ని మిళితం చేస్తాయన్నారు. తద్వారా వేగంగా మారుతున్న ప్రపంచంలో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలు ,ఆత్మవిశ్వాసం, అనుకూలతలను పెంపొందించుకోవడంలో యువతకు ఎంతగానో తోడ్పడతాయన్నారు. ఈ ఐబీ మంథన్ 2026 లో దేశవ్యాప్తంగా ఉన్న ఇంటర్నేషనల్ బాక్యూలరేట్ (ఐబీ) పాఠశాలలకు చెందిన దాదాపు రెండు వందల మంది విద్యావేత్తలు,పాఠశాల నాయకులు హాజరయ్యారు. వృత్తిపరమైన చర్చలు, ఆలోచనల మార్పిడి, పరస్పర అవగాహన కోసం ఈ ఒకరోజు సదస్సు నిర్వహించారు.వేగంగా మారుతున్న ప్రపంచాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేలా యువతను తీర్చిదిద్దుతూ, పాఠశాలల విద్యార్థుల స్వీయ చొరవ, మూల్యాంకనం, సమ్మిళితత్వం, నాయకత్వాన్ని ఏ విధంగా బలోపేతం చేయవచ్చో పరిశీలించాలని ఈ సదస్సులో ప్రతినిధులను కోరారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది.ఇంటర్నేషనల్ బాక్యూలరేట్ సౌత్ ఆసియా,జపాన్ విభాగం హెడ్ డాక్టర్ ఆశిష్ త్రివేది,అకాడమీ హెడ్ డాక్టర్ జోనాథన్ లాంగ్ పాల్గొన్నారు.రెండు విడతలుగా జరిగిన బ్రేక్అవుట్ సెషన్లలో విద్యార్థుల స్వీయ చొరవ, మూల్యాంకనం, సమ్మిళితత్వం, నాయకత్వం, పరస్పర అనుసంధాన పాఠశాల వర్గాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రతినిధులు చర్చించారు.ఈ సమావేశాలు విద్యా సూత్రాల చర్చతో పాటు తరగతి గది ఆచరణాత్మక పద్ధతులను క్షుణ్ణంగా పరిశీలించేలా సాగాయి. 'వెన్ లెర్నర్స్ లీడ్ దేర్ లెర్నింగ్: ఫ్రమ్ ప్యాషన్ అండ్ పర్పస్ టు యాక్షన్ అండ్ ఇంపాక్ట్' అనే సెషన్‌లో విద్యార్థులు తమ చదువుపై అర్థవంతమైన బాధ్యతను తీసుకునేలా పాఠశాలలు ఎలాంటి అనుకూల వాతావరణాన్ని కల్పించవచ్చో చర్చించారు.దే గాట్ ది ఆన్సర్. డిడ్ దేర్ థింకింగ్ చేంజ్?'అనే మరో సెషన్‌లో కేవలం విద్యార్థి చెప్పిన సమాధానం సరైనదా? కాదా? అన్నదానిపైనే దృష్టి పెట్టకుండా, వారి దృక్పథం, భావనలపై అవగాహన, ఆలోచనా సరళిలో వచ్చిన మార్పులను మూల్యాంకనం ద్వారా ఎలా గుర్తించవచ్చో అసలైన విద్యార్థుల స్పందనల ఆధారంగా పరిశీలించారు.

# రక్తదాతలే ప్రాణదాతలు... సేవే లక్ష్యంగా భారత రక్తదాన సేవా మిషన్

**ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో రక్తదాతలను ఒకే వేదికపైకి తీసుకురావడమే లక్ష్యం**

**సుమారు 200 మంది రక్తదాతలు, సామాజిక సేవకులు, ఉపాధ్యాయులకు అవార్డులు**






**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలను ప్రోత్సహించడంతో పాటు సామాజిక సేవకు అంకితమైన వారిని గుర్తించి సత్కరించడమే లక్ష్యంగా భారత రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ ముందుకు సాగుతోందని సంస్థ అధ్యక్షులు డాక్టర్ కురుమేటి నవీన్ తెలిపారు. రక్తదానం ఒక సామాజిక బాధ్యతగా మారాలనే సంకల్పంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని రక్తదాతలను ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు సంస్థ కృషి చేస్తోందన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలోని పీఎస్ గార్డెన్స్‌లో భారత రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ సర్వీస్ అవార్డ్స్--2026, బెస్ట్ టీచర్ అవార్డ్స్--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ కురుమేటి నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన రక్తదాతలు, సామాజిక సేవకులు, ఉపాధ్యాయులను గుర్తించి సుమారు 200 మందికి అవార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ సభ్యులు నవీన్‌బాబు, హేమంత్,బాబు మాట్లాడుతూ.. సమాజ సేవనే లక్ష్యంగా చేసుకుని సేవలందిస్తున్న వారిని గుర్తించి ప్రోత్సహించడంతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని రక్తదాతలను ఒక బృందంగా ఏర్పాటు చేయడమే సంస్థ ప్రధాన ఉద్దేశమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తం అందేలా దాతలను సమన్వయం చేయడం, యువతలో రక్తదానంపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర, జిల్లా స్థాయిలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**రక్తదానాన్ని ప్రోత్సహించడం అభినందనీయం**

ముఖ్య అతిథిగా పాల్గొన్న వరల్డ్ రికార్డ్ బ్లడ్ డోనర్ సంపత్ మాట్లాడుతూ.. రక్తదాన సేవలను విస్తరించడంతో పాటు యువతను రక్తదానం వైపు ప్రోత్సహిస్తున్న భారత రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ నిర్వాహకులను అభినందించారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని సూచించారు.
మరో ముఖ్య అతిథి గౌతమ్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి అన్నదానం, రక్తదానం తదితర సేవలు అందిస్తున్న వారిని గుర్తించి సుమారు 200 మందికి అవార్డులు అందించడం అభినందనీయమన్నారు. భారత రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

**రక్తదాతలకు అండగా డాక్టర్ నవీన్**

రక్తం కోసం ఎదురుచూస్తున్న వారికి సకాలంలో రక్తం అందేలా రక్తదాతలను సమన్వయం చేయడం, స్వచ్ఛంద రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, యువతను రక్తదానానికి ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలకు డాక్టర్ కురుమేటి నవీన్ నాయకత్వం వహిస్తున్నారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే సేవను మరింత విస్తృతం చేయాలనే లక్ష్యంతో రెండు రాష్ట్రాల్లోని రక్తదాతలను ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు ఆయన చేస్తున్న కృషి కొనసాగుతోంది.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు రామచంద్రయ్య గౌడ్, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, అతిథులు మబ్బు మహేష్, యంగ్ ఇండియన్ బ్లడ్ బాలు, ఎయిమ్ హాస్పిటల్ అదనపు ప్రొఫెసర్ యతుకూల్, మానసిక వికలాంగుల సంఘం అధ్యక్షురాలు రేణుక, ఆర్ఆర్‌కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆర్కే, డాక్టర్ మున్నూరు షరీఫ్ అహ్మద్, పైళ్ల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# వాజ్‌పేయి నగర్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

ఏడో రోజు అన్నదానం.. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

లడ్డూలు, పెన్నులు, నోటుపుస్తకాల వేలంపాటకు విశేష స్పందన

తల్లి గంగమ్మ ఒడికి చేరిన విఘ్నేశ్వరుడు







**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి )** వినాయక చవితి సందర్భంగా వాజ్‌పేయి నగర్‌లో కట్టా సాంబయ్య, కట్టా దుర్గారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఏడు రోజులుగా ప్రత్యేక పూజలందుకున్న విఘ్నేశ్వరుని వద్ద ఉంచిన లడ్డూలు, పెన్నులు, నోటుపుస్తకాలకు నిర్వహించిన వేలంపాట భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. రెండు లడ్డూలకు నిర్వహించిన వేలంపాటలో అవంతిక, చిన్నబాబు కలిసి ఒక లడ్డూను రూ.4,801కు సొంతం చేసుకోగా, మరో లడ్డూను చంద్రహాసిని రూ.4,201కు దక్కించుకున్నారు. అదేవిధంగా విఘ్నేశ్వరుని వద్ద పూజించిన మూడు పెన్నులను వేలం వేయగా ఒక్కొక్క పెన్నును రూ.111 చొప్పున అమ్ములు, గౌతమ్, కన్నయ్య సొంతం చేసుకున్నారు. మూడు నోటుపుస్తకాలకు నిర్వహించిన వేలంపాటలో ఆద్య రూ.201కు, చంద్రహాసిని రూ.371కు, అక్షయ అత్యధికంగా రూ.1,001కు ఒక నోటుపుస్తకాన్ని సొంతం చేసుకున్నారు. భక్తులు ఉత్సాహంగా వేలంపాటలో పాల్గొనడం ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల సహకారంతో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం, వేలంపాట విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో వాజ్‌పేయి నగర్ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వేలంపాట కార్యక్రమం అనంతరం విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల భజనలు, జై గణేశ్ నామస్మరణల మధ్య నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. గణనాథుడిని శోభాయాత్రగా తీసుకెళ్లి తల్లి గంగమ్మ ఒడికి చేర్చారు. దీంతో వాజ్‌పేయి నగర్‌లో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ముగిశాయి.

# గణపయ్యకు ఘనమైన పూజలు

జగద్గిరిగుట్టలో భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి )** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్‌లోని తెలంగాణ తల్లి విగ్రహ ఆవరణలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి సోమవారం ఎనిమిదో రోజు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ కౌన్సిలర్ కే. ఏసురత్నం, సీపీఐ మండల నాయకులు డి. రాములు హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చంచారపు భాస్కర్ రెడ్డి, కూరపాటి శ్రీ రామరాజు, పాండాల శ్రీనివాస్ గౌడ్, సరస్వతి నరేందర్ రాజు, జనుముల జగన్మోహన్ ముదిరాజ్, రాజగిరి నరేష్ రెడ్డి, బింగి శ్రీనివాస్ గౌడ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు గణేష్ మండపం ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు, బుధవారం గణనాథుని నిమజ్జనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# కుక్కల బెడద గురించి ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మిద్దెల మల్లారెడ్డి




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదీనాగూడ డివిజన్ పరిధి లోని ఆరోహన్ స్కూల్ సమీపంలో విపరీతమైన కుక్కల బెడద ఉంది అని సోమవారం ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.ఇట్టి ఫిర్యాదుకు స్పందించిన అధికారులు వెంటనే కుక్కలను పట్టడానికి వెటర్నరీ డిపార్ట్మెంట్ వారిని పంపించిన వెటర్నంట్ అధికారి గీత మేడం వారికి ఎంతో కృతజ్ఞతలు అలాగే డివిజన్ పరిధిలో ఎక్కడెక్కడ ఉన్నాయో అన్ని కుక్కలను పట్టుకెళ్ళి సురక్షిత ప్రాంతాలలో వదలాలని సూచించిన మిద్దెల మల్లారెడ్డి ఇట్టి కార్యక్రమంలో గంగారం సంగారెడ్డి రాజు యాదవ్ పాల్గొన్నారు.

# అత్యున్నత పనితీరు, ఆకర్షణీయమైన డిజైన్ కలయిక!




**హైదరాబాద్ (ప్రజాజ్యోతి)** ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ సంస్థ నోవా 2 సిరీస్ లో తాజా స్మార్ట్‌ఫోన్ అయిన నోవా 2 పవర్ 5జీని విడుదల చేసింది. ఇది సాంకేతికతను ఇష్టపడే తరానికి అత్యాధునిక డిజైన్, నమ్మదగిన పనితీరు, దీర్ఘకాలం నిలిచే శక్తి కలయికను అందిస్తుంది. స్మార్ట్‌ఫోన్ విడుదల కార్యక్రమాల సంప్రదాయ పద్ధతికి భిన్నంగా, నోవా 2 పవర్ ను న్యూ ఢిల్లీలో ర్యాంప్ పై ఆవిష్కరించారు; అక్కడ ఫ్యాషన్, సాంకేతికత సహజంగా మిళితమయ్యాయి. ముఖ్య కార్యనిర్వాహక అధికారి మాధవ్ సేథ్ మాట్లాడుతూ నేటి కాలంలో సాంకేతికత వ్యక్తిగతమైనది. స్మార్ట్‌ఫోన్ కేవలం ఉపయోగకరమైన సాధనం కాదు; అది తనను తాను వ్యక్తపరచుకునే మాధ్యమం. నోవా 2 పవర్ లో డిజైన్, పనితీరు ఒకదానికొకటి సరితూగుతాయి. దీని ఆకర్షణీయమైన కలర్ ఫ్యూషన్ డిజైన్ సహజంగానే దృష్టిని ఆకట్టుకుంటుంది; అదే సమయంలో దీని అంతర్గత శక్తి రోజువారీ జీవితానికి అండగా నిలుస్తుంది. సాంకేతికత, డిజైన్, వ్యక్తిగత అభివ్యక్తి కూడలిలో ఉన్న ఈ పరికరాన్ని ర్యాంప్ పై ఆవిష్కరించడం సముచితమైన నిర్ణయం."స్ఫూర్తినిచ్చే డిజైన్, దీర్ఘకాలం నిలిచే శక్తి నోవా 2 పవర్ చూడటానికి మాత్రమే బాగుండేది కాదు; ఇది మన్నిక కోసం రూపొందించబడింది అన్నారు.

# బాసురాగడిలో ఘనంగా వినాయకుడి పూజలు

అన్నప్రసాద వితరణలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు





**మేడ్చల్, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** గుండ్లపోచంపల్లి 299 డివిజన్ పరిధి బాసురేగడిలో అంబేద్కర్ యువజన సంఘం వారు వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెలకొల్పిన వినాయక మండపం వద్ద సోమవారం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌టీఏ మెంబర్ బీమిడి జైపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, గుండ్లపోచంపల్లి డివిజన్ మాజీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, గువ్వ రవి, వేముల శ్రీనివాస్ రెడ్డి, పూడూర్ పోచయ్య, సద్ది ప్రకాష్ రెడ్డి, గుండ్లపోచంపల్లి డివిజన్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు కుండ భాను చందర్, కావలి భాస్కర్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ మాజీ అధ్యక్షురాలు తాటికాయల కోమలత, గుండ్లపోచంపల్లి డివిజన్ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ డివిజన్ అధ్యక్షులు చాప రాజు, చిల్ల వెంకట్, చిల్ల సాయి, అలియాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ వెంకటేష్ అబ్రర్, కుమార్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్యూర్ పరిధిలో శేరిలింగంపల్లి ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ కు శ్రీకారం

ఏడాదిలో లక్ష ఇళ్ల నిర్మాణము ప్రభుత్వ లక్ష్యం



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** క్యూర్ పరిధిలో శేరిలింగంపల్లి ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శ్రీకారం,క్యూర్ పరిధిలో ఏడాది లో లక్ష ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం,ఏడాదిలో గృహప్రవేశాలు జరిగేలా ప్రణాళిక,అర్హులైన పేదలకు పారదర్శకంగా లక్కీడిప్ ద్వారా కేటాయింపు.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం విలేజ్ మల్కం చెరువు వెనుక, 2.85 ఎకరాలలో (11,551.24 చ.మీ.) నూతనంగా నిర్మించబోయే ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం కొరకు జరిగిన భూమి పూజ కార్యక్రమంలో గౌరవ హౌసింగ్, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ బోగారపు దయానంద్ గుప్తా,యాదవ కో ఆపరేటివ్ చైర్మన్ రఘునాథ్ యాదవ్,అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి, హౌసింగ్ పి డి నాయక్,ఆర్డీవో శ్రీధర్, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి,తాజా మాజీ కార్పొరేట్లు దొడ్ల వెంకటేశ్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్, నార్నె శ్రీనివాస రావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... పేదల సొంతింటి కల సాకారానికి శిలాఫలకం నేడు పడబోతోంది. అని, నేడు పేదవాడి పండుగ దినం అని పేదలకోసం అత్యంత ఖరీదైన ఈ ప్రాంతంలో నిర్మించబోయే ఇందిరమ్మ టవర్స్ మన ప్రియతమ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా భూమిపూజ చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని, ఒక ఏడాదిలో పూర్తి చేయాలని తలపెట్టిన ఈ ప్రాజెక్టు లో ఫేజ్ 1 కింద 480,ఫేజ్ 2 కింద 680 ఇళ్ళు నిర్మించనున్నారు అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం హైదరాబాద్ గృహ నిర్మాణ రంగంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది.హైదరాబాద్ మహానగరంలో ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేద,మధ్యతరగతి కుటుంబాల కలను సాకారం చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేస్తోంది అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కు నా తరుపున,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.నాలుగు టవర్స్ నిర్మించడం జరుగుతుంది.ఒక్కో టవర్‌లో 120 చొప్పున ఫ్లాట్స్ ఉంటాయి.ఒక్కో ఫ్లోర్‌లో 12 ఫ్లాట్స్ ఉండేలా 480 ఫ్లాట్స్ నిర్మాణం జరుగుతుంది అని, ఒక్కో ఫ్లాట్ 528 చదరపు అడుగులు అని,లబ్ధిదారుడు కేవలం రూ. 6 లక్షలు ప్రభుత్వ సబ్సిడీ: రూ. 5 లక్షలు,భూమి ఉచితంగా ఇస్తుంది అని, ఈ ప్రాంతంలో ఎకరా రూ. 264 – 269 కోట్లు. 2.85 ఎకరాల విలువ సుమారు రూ. 752 – 767 కోట్లు, మార్కెట్ ధర: ఇక్కడ ఒక ఫ్లాట్ బయట కొనాలంటే రూ. 50 లక్షలు, పేదలకు నగరంలోనే, ఉద్యోగాలకు దగ్గరలో సరసమైన,గౌరవప్రదమైన ఇల్లు అందుబాటులోకి వస్తుంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఆటో రిక్షా నడుపుకునే వారికి, ట్యాక్సీ డ్రైవర్లకు లబ్ది చేకూరేలా చూడాలని,,వారికి ట్యాక్సీ నడుపుతూ జీవనం గడుపుతున్నారు అని వారిని దృష్టిలో పెట్టుకొని 4 వీలర్ ఉండటం వలన వారికి ఇందిరమ్మ టవర్స్ లో ఇండ్ల కు అప్లై చేసుకోవడానికి పెసులుబాటు కల్పించాలని నిజమైన అర్హులైన లబ్ధిదారులకు అవకాశం ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి పీఏసీ చైర్మన్ గాంధీ తీసుకువెళ్లడం జరిగినది. దీనికి సానుకూలంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగినది. ట్యాక్సీ వారికి కూడా అవకాశం కల్పిస్తామని మంత్రి తెలియచేశారు.ఇటీవల లక్కీ డీప్ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరుగుతుందని,లక్కీ డీప్ ఇటీవల నిర్వహించడం జరిగినది.ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులకు అందించే ఇళ్లు సౌకర్యవంతంగా,ఆధునిక ప్రమాణాలతో నిర్మించనున్నాం.ప్రతిపాదిత ఇంటిలో ఒక బెడ్‌రూమ్, హాల్, కిచెన్‌తో కలిపి సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణం ఉంటుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న ఈ ఇళ్లలో లబ్ధిదారుడి పేరుతో అన్‌డివైడెడ్ షేర్ కింద సుమారు 20 నుంచి 25 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది.హైదరాబాద్‌లో భూముల ధరలు ఆకాశాన్ని తాకుతున్న నేపథ్యంలో నగరంలోనే సొంత ఇల్లు కావాలనే పేదల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ తిమ్మాపూర్ లో ఘనంగా గంగమ్మ ఒడికి గణనాథుడు

కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో కనులపండువగా శోభాయాత్ర

డప్పుచప్పుళ్లతో కేరింతలు కొట్టిన చిన్నాపెద్దా

ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్,వైస్ చైర్మన్ అందె మోహన్,మండల్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్

తీరొక్క నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు



**కొత్తూరు సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** ఏడు రోజులపాటు విశేష పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్ లో చత్రపతి శివాజీ యూత్,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో విగ్నేశ్వర స్వామిని ఉంచి కనుల పండువలా శోభాయాత్రలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,షాద్ నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అందె మోహన్,ఫరూక్ నగర్ కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం దారి పొడువునా డప్పు చప్పుళ్ల,నృత్యాలు, విన్యాసాలతో చిన్నాపెద్దా కేరింతలు కొట్టారు. గణనాథులకు నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు.జై బోలో గణేశ్ మహరాజ్‌కీ.. గణపతి బప్పా మోరియా..' అంటూ నినదిస్తూ గంగమ్మ ఒడికి సాగనంపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్,తిమ్మాపూర్ మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీర్లగూడ మహేష్ గౌడ్,చిలకమర్రి నరసింహ,యువ నాయకుడు నవీన్ చారి,అనిల ్,ప్రవీణ్, కొండారెడ్డి సుమన్,యూత్ సభ్యులు శివ కుమార్,ఖలీద్, శ్రీకాంత్ ,హేమంత్, కిట్టు,వినోద్, చైతన్య,రాము,శారణ్, నిక్కీ,వంశీ,కార్తీక్,మూర్తు, తదితరులు పాల్గొన్నారు.

# మద్దూరు ఫామ్‌హౌస్ భూములపై రాజకీయ వేడి.. కాంగ్రెస్ నేతల పరిశీలన

ప్రభుత్వ భూములు, ఇనాం, అసైన్డ్ భూములపై రెవెన్యూ వివరాలు తీసుకుని సీఎంకు నివేదిక ఇస్తామని వెల్లడి







**షాబాద్, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి )** ప్రభుత్వ భూములు, అసైన్డ్, ఇనాం భూములను పరిరక్షించే అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా కాంగ్రెస్ నాయకుల బృందం సోమవారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూరు గ్రామంలోని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి ఫామ్‌హౌస్ ప్రాంతాన్ని పరిశీలించింది. ఉదయం ప్రజాభవన్ నుంచి బయలుదేరిన కాంగ్రెస్ నేతలు మద్దూరుకు చేరుకుని ఫామ్‌హౌస్ పరిసరాల్లోని భూముల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, ఎఫ్‌టీఎల్ పరిధిలోని భూముల ఆక్రమణలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయని అన్నారు. గతంలో సాధారణ వ్యవసాయం చేసుకునే స్థితిలో ఉన్న వ్యక్తులకు పదేళ్ల పాలనలో భారీగా ఆస్తులు ఎలా సమకూరాయో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డికి వివిధ ప్రాంతాల్లో భారీగా భూములు, ఆస్తులు ఎలా సమకూరాయనే అంశంపై సమగ్రంగా విచారణ జరగాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. షాబాద్ మండలం మద్దూరులో ఉన్న ఫామ్‌హౌస్‌కు సంబంధించిన భూముల్లో కూడా కొన్ని భూములు ఇనాం భూములుగా ఉన్నట్లు రెవెన్యూ అధికారుల నుంచి సమాచారం అందిందని వారు తెలిపారు.

### 12 ఎకరాల ఇనాం భూమిపై విచారణకు డిమాండ్

మద్దూరులోని ఫామ్‌హౌస్‌కు సంబంధించిన సుమారు 50 ఎకరాల భూమిలో దాదాపు 12 ఎకరాలు ఇనాం భూమిగా ఉన్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. అయితే ఈ భూముల హక్కులు, రికార్డులు, యాజమాన్య వివరాలు అధికారికంగా పూర్తిస్థాయిలో నిర్ధారించాల్సి ఉందని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా గత పదేళ్లలో ప్రభుత్వ, ఇనాం, అసైన్డ్ భూములకు సంబంధించి జరిగిన ఆక్రమణలపై సమగ్ర పరిశీలన జరగాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో విలువైన భూముల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### ప్రభుత్వ భూములు గుర్తించి ప్రజలకు అందేలా చర్యలు

ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లు తేలితే వాటిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ నేతలు తెలిపారు. భూముల రికార్డులను పరిశీలించి, 1950ల నుంచి ఇప్పటి వరకు భూముల హక్కుల్లో జరిగిన మార్పులు, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నివేదిక అందజేస్తామని చెప్పారు.

చట్టపరంగా ప్రభుత్వానికి చెందిన భూములు ఆక్రమణకు గురైనట్లు నిర్ధారణ అయితే వాటిని తిరిగి స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంపద దుర్వినియోగమైందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక మంది త్యాగాలు చేస్తే, ఆ ఉద్యమ ఫలితంగా ఏర్పడిన రాష్ట్రంలో కొందరు నాయకులు భారీగా ఆస్తులు కూడబెట్టుకున్నారని విమర్శించారు.క్షేత్ర స్థాయి పర్యటనకు వచ్చిన వారికి ఎంపీలు బలరాం నాయక్, సురేశ్ షెట్కార్,, చామల కిరణ్ కుమార్రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ల ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, వీర్ల శంకర్, కుంభం అనిల్, మందుల సామ్యూల్, బత్తుల లక్ష్మా రెడ్డి,ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, పలువురు ఎమ్మెల్యేలు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ స్థానిక సర్పంచ్ రాజు నాయక్, ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు.

# తలకొండపల్లి బీజేపీ నూతన మండల అధ్యక్షుడిగా నీలకంఠ పాండు ఏకగ్రీవ ఎన్నిక





**తలకొండపల్లి,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా నీలకంఠ పాండు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవారం తలకొండపల్లిలో నిర్వహించిన మండల అధ్యక్ష ఎన్నిక సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో గోరటి నర్సింహ బీజేపీ కండువా వేసి ఆయన ఎన్నికను అధికారికంగా ప్రకటించారు.అనంతరం నూతన అధ్యక్షుడు నీలకంఠ పాండు మాట్లాడుతూ...తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన తల్లోజు ఆచారికి,జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని,బూత్ స్థాయి నుండి కార్యకర్తలను కలుపుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చెక్కల లక్ష్మణ్,మాజీ బీజేపీ మండల అధ్యక్షులు రవి గౌడ్,వెంకట్రావుపేట సర్పంచ్ ఇమ్మడి మహేష్,పోతుగంటి మహేష్,వెంకటేష్,శ్రీశైలం తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొని నూతన మండల అధ్యక్షుడికి ఘనంగా అభినందనలు తెలిపారు.

# కోయంబత్తూరు ర్యాలీలో మస్కరెన్హాస్ విజయం..




**హైదరాబాద్ (ప్రజాజ్యోతి)** ఫ్యాబిడ్ అహ్మర్, మిలెన్ జార్జ్‌లకు చివరి దశలో ఎదురైన అనూహ్య పరాజయంతో, డీన్ మస్కరెన్హాస్, గగన్ కరుంబయ్యా జంట బ్లూబ్యాండ్ స్పోర్ట్స్ ర్యాలీ ఆఫ్ కోయంబత్తూరులో అద్భుత విజయాన్ని అందుకుంది. రాత్రికి తొమ్మిది సెకన్ల వెనుకంజలో ఉన్న ఈ జంట, ఆదివారం అద్భుతమైన వేగంతో పోటీని మలుపుతిప్పి 23.482 సెకన్ల ఆధిక్యంతో విజయం సాధించింది. కర్ణ కదూర్, మూసా షరీఫ్ రెండో స్థానంలో నిలవగా, జేసన్ సాల్దాన్హా, శ్రీనివాస్ మూర్తి పి.వి. మూడో స్థానాన్ని దక్కించుకున్నారు. 2026 ఎఫ్ఎంఎస్‌సీఐ ఇండియన్ నేషనల్ ర్యాలీ ఛాంపియన్‌షిప్ రెండో రౌండ్ కోయంబత్తూరులో జరిగింది. నగర పరిసర ప్రాంతాల్లోని కఠినమైన గ్రావెల్ రోడ్లపై సెప్టెంబర్ 19, 20 తేదీల్లో జరిగిన ఈ పోటీలో మొత్తం 64 మంది పోటీదారులు పాల్గొన్నారు. ఎనిమిది దశలు.. రెండు రోడ్లు.. చివరి వరకు ఉత్కంఠ. రెండు రోజుల పాటు జరిగిన ఈ ర్యాలీలో మొత్తం ఎనిమిది స్టేజ్ రన్స్, 110.80 కిలోమీటర్ల పోటీ దూరం ఉన్నాయి. ఇందులో ఎక్కువ భాగం గ్రావెల్ రోడ్లపైనే సాగింది.

# ఇంటి నుంచి వెళ్లి యువకుడి అదృశ్యం

ఆచూకీ కోసం పోలీసుల విజ్ఞప్తి



**చేవెళ్ల, సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):** ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని 17 వ వార్డు సీపీఐ కాలనీకి చెందిన మహమ్మద్ సమీర్ (19) ఈ నెల 18న సాయంత్రం 6 గంటల నుంచి కనిపించకుండా పోయాడు. మెకానిక్‌గా పనిచేస్తున్న సమీర్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు బంధువులు, పరిసర ప్రాంతాల్లో గాలించినా ఫలితం లేకపోయింది. దీంతో పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల వివరాల ప్రకారం.. సమీర్ తల్లి ఎం.డి. ఫాతిమా ఈ నెల 18న సాయంత్రం 4 గంటలకు పని నిమిత్తం హోటల్‌కు వెళ్లారు. సుమారు 6 గంటలకు ఇంటికి తిరిగి వచ్చేసరికి సమీర్ కనిపించలేదు. అతని మొబైల్‌కు ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్‌లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బంధువులు, తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. గతంలోనూ సమీర్ తల్లికి సమాచారం ఇవ్వకుండా మన్నెగూడలోని ఓ మదర్సా హాస్టల్‌లో సుమారు మూడు నెలలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. అక్కడ కూడా విచారించినప్పటికీ అతని జాడ తెలియలేదు.

సమీర్ వివరాలు

సమీర్ ఎత్తు సుమారు 6 అడుగులు, తెల్లని ఛాయ కలిగి ఉంటాడు. తెలుగు, హిందీ భాషలు మాట్లాడగలడు. చివరిసారిగా సీపీఐ కాలనీ, చేవెళ్లలో కనిపించాడు. సమీర్ ఆచూకీ తెలిసిన వారు లేదా ఎక్కడైనా కనిపించినట్లయితే వెంటనే చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు. యువకుడిని సురక్షితంగా కుటుంబ సభ్యుల వద్దకు చేర్చేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# వినాయక ఉత్సవాలతో భారతీయుల ఐక్యత చాటిచెబుతున్నాం: గూడ ఐలయ్య గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి )** వినాయకుని ఉత్సవాల వలన భారతీయుల ఐక్యత చాటు చెబుతోంది వినాయకుని ఆశీర్వాదములతో ప్రజా పాలన కొనసాగాలి కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఒబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ జగద్గిరిగుట్ట మైసమ్మ నగర్ బుద్ధ విహార్ వినాయక కమిటీ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు సన్న బియ్యం ఫ్రీ బస్సుల కరెంటు ఆసరా పెన్షన్ ఇందిరమ్మ ఇండ్లు పథకాలు వినాయకుని ఆశీర్వాదంతో ముందుకు కొనసాగాలని దేవుని ప్రార్థించారు గణేష్ ఉత్సవాల వలన మన ఐక్యత చాటి చెబుతుందని అన్నారు కార్యక్రమంలో ఎల్ఐసి వెంకటేష్ రాజు గౌడ్ సంగమేష్ భాస్కర్ రమేష్ చారి ప్రజానాట్యమండలి ప్రవీణ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నేలపాటి రామారావు జన్మదిన వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)** హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు జన్మదిన వేడుకలు వనస్థలిపురంలోని ప్రశాంత్ నగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకోగా వారి సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు శాలువా కప్పి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నేలపాటి రామారావు మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మామ, బాబాయ్, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ప్రశాంత్ నగర్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో నిర్వహణ బాధ్యతలు తాను చేపడుతున్న అన్నారు. సమాజానికి తన వంతు ఉడతా భక్తిగా మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆలోచన ఎప్పుడూ మనసులో చక్కర్లు కొడుతుందన్నారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ సహకారంతో ప్రశాంత్ నగర్ లో సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో గణేష్ యోగా మండపాన్ని నిర్మించడం జరిగిందన్నారు. అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, వికలాంగుల కు ఉపయోగపడే ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలు తన దృష్టికి వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కాలనీవాసులు అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలు లేని కాలనీగా తీర్చిదిద్దడమే తన బాధ్యత అన్నారు.

# కౌకూర్‌లో మురుగు కాలువల సమస్యలపై హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ ఢ ఎస్‌బి అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన





**అల్వాల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు నాయకత్వంలో, మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో, కౌకూర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈరోజు హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ ఢ ఎస్‌బి శఖ అధికారులు కౌకూర్‌లోని పెన్షన్‌పురా మరియు హరిజన్ బస్తీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ప్రధాన సమస్యగా ఉన్న సీవరేజ్ లైన్ ఓవర్‌ఫ్లో, మురుగు నీటి సమస్యలను అధికారులు పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకుని, అవసరమైన ప్రాంతాల్లో కొలతలు తీసుకుని సమస్య తీవ్రతను నమోదు చేశారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా తుడిమెళ్ల మల్లికార్జున్ స్థానిక ప్రజలతో కలిసి సీసీ రోడ్లు, వీధి దీపాలకు సంబంధించిన సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు మెరుగుపడేలా సంబంధిత శాఖల ద్వారా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ ఢ ఎస్‌బి యాప్రల్ సెక్షన్ సూపర్‌వైజర్లు శ్రీకాంత్, నవీన్, కాంగ్రెస్ నాయకులు శివరాజ్, స్థానికులు కిరణ్, కృష్ణ, అరవింద్, మనీష్, రాజ్ కుమార్, ఆరిఫ్, షానవాజ్, అజాజ్, జలీల్ తదితరులు పాల్గొన్నారు. కౌకూర్‌ను అభివృద్ధి చేసి మోడల్ కౌకూర్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా, ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తుడిమెళ్ల మల్లికార్జున్ తెలిపారు.

# అర్హులంతా సంక్షేమ పథకాల లబ్ధి పొందాలి

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీశైలం

కుర్మిద్ద నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

కాంగ్రెస్ గ్రామ కమిటీ నూతన అధ్యక్షులుగా జోసెఫ్



**యాచారం, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు కురుమిద్దలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోటె శ్రీశైలం ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్ గ్రామ కమిటీ నూతన అధ్యక్షులుగా గోపలి జోసెఫ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ గా పాలోజు సాయి చరణ్, ఉపాధ్యక్షులుగా జక్కుల రాజు ఏకగ్రీవంగా ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా నీలం చక్రపాణి, కార్యదర్శిగా సురిగి రమేష్ గౌడ్, కోశాధికారిగా పలమొని రాజు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం శ్రీశైలం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులంతా పొందేలా కృషి చేయాలని చెప్పారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ నాయకత్వంతో కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అనంతరం ఎన్నికైన వారందరికీ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రికెట్ కు ఎంపికైన మనోజ్

పాఠశాల పిడి మల్లేష్

జిల్లాస్థాయిలో మరింత అత్యద్భుతంగా రాణించాలి

సర్పంచ్ మస్కు శరణం అనిత

వ్యాయామ టీచర్ తోనే క్రీడా నైపుణ్యాల సాధన



**యాచారం, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** పాఠశాల స్థాయిలో విద్యార్థులు క్రీడల్లో మరింత ఉన్నతంగా రాణించేలా ఎస్జిఎఫ్ క్రీడల ప్రోత్సాహం విద్యార్థుల వెన్నంటే ఉండడం అభినందనీయమని సర్పంచ్ మస్కు అనిత శరణం అన్నారు. యాచారం జెడ్పీ హై స్కూల్లో ఎస్ఎస్సి చదువుతున్న మనోజ్ 70వ ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడలకు ఎంపికయ్యారు. సోమవారం ఇబ్రహీంపట్నంలో గురుకుల విద్యాపీఠ్ లో జోనల్ స్థాయి క్రికెట్ కం సెలక్షన్స్ నిర్వహించారు. సెలక్షన్స్ లో మనోజ్ అత్యద్భుతమైన క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి జిల్లా స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల పిడి మల్లేష్ చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. నిరంతరం వ్యాయామ టీచర్ పర్యవేక్షణ వల్లే ప్రతి క్రీడాకారునిలో అంతర్గతంగా దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను గుర్తించడం సాధ్యమవుతుందన్నారు. హెచ్ఎం శ్రీదేవి, టీచర్లను అభినందించారు. జిల్లాస్థాయి క్రీడల్లో మనోజ్ మరింత అద్భుతంగా రానించి పాఠశాలకు గ్రామానికి పేరు తేవాలని సర్పంచ్ ఆకాంక్షించారు.

# అనుమతులేవ్ అయినా నిర్మాణం పూర్తి.?

రీవేరా ఫంక్షన్ హాల్ పై ప్రజావాణిలో ఫిర్యాదు

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

ఉపసర్పంచ్ కావ్య వెంకట్ రెడ్డి

నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

గ్రామ వార్డు సభ్యులు నర్కుడి మహేందర్



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి:** ఉప్పరిగూడ రెవెన్యూ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన, రీవేరా ఫంక్షన్ హాల్ పై చర్య తీసుకోవాలని, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయికి, ఉపసర్పంచ్ కావ్య వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు నర్కుడి మహేందర్, కొంగరి రవితేజ ఫిర్యాదు చేశారు. ఇబ్రహీంపట్నం కల్సా, ఉప్పరిగూడ రెవెన్యూ పరిధిలోని సివిఆర్ కళాశాల సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి రివేరా ఫంక్షన్ హాలును అక్రమంగా నిర్మించారని, గ్రామం ఉపసర్పంచ్ కావ్య వెంకటరెడ్డి, గ్రామ వార్డు సభ్యులు నరుకుడి మహేందర్, కొంగరి రవితేజలు ఆరోపిస్తూ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే, రీవేరా ఫంక్షన్ హాల్ అక్రమ నిర్మాణానికి దారితీసిందని వారు ఆరోపించారు. అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా నిర్మించిన ఫంక్షన్ హాల్ పై చర్యలు తీసుకోవాలని, పలుమార్లు గ్రామ కార్యదర్శి ఫిర్యాదు చేసిన పట్టించుకోని మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

# రేషన్ కార్డు పేద కుటుంబాల ఆత్మగౌరవానికి ప్రతీక

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి : కౌడే మహేష్ కురుమ



**మేడ్చల్, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదని, పేద కుటుంబాలకు ఆహార భద్రతతో పాటు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని రేషన్ షాపు నంబర్ 3301019 వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రేషన్ షాపు డీలర్ మొలంగిరి నాగమణి రామకృష్ణాచారితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. పేద కుటుంబాలకు సన్నబియ్యం అందిస్తూ ఎవరూ ఆకలితో అలమటించకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో లబ్ధిదారులకు ప్రయోజనాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ డివిజన్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, రామకృష్ణాచారి, షేక్ అంజత్, రియాజ్, ఇంతియాజ్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# షాపూర్ నగర్‌లో ఘనంగా వినాయక పూజలు -- అన్నదానంలో పాల్గొన్న పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి )** సూరారం డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్ కాలనీలో తాటి రవికుమార్ మరియు వారి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపానికి ముఖ్యఅతిథిగా సిఎంసి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ , కమిటీ సభ్యులు బస్వరాజు , నరహరి, లక్ష్మణ్,శేషు, నగేష్, కుమార్, శేఖర్ గౌడ్, సాయి ,సుజి ,కృష్ణ రోహన్ మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం --- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి )** షాపూర్‌నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నివాస కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా వినాయక నవరాత్రి వేడుకల పూజా కార్యక్రమాలకు హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు. అలాగే నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు.

# సీపీఐ కాలనీలో లడ్డూ వేలంలో జోరు

పెద్ద లడ్డుమల్లేష్.. చిన్న లడ్డూను సత్యనారాయణ సొంతం





**చేవెళ్ల, సెప్టెంబర్21(ప్రజా జ్యోతి):** చేవెళ్ల 17వ వార్డు సీపీఐ కాలనీలో వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జన వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. నిమజ్జనాన్ని పురస్కరించుకుని నిర్వహించిన లడ్డూ వేలంపాటలో భక్తులు ఆసక్తిగా పాల్గొన్నారు. పెద్ద లడ్డూకు రూ.57,001 ధర పలకగా.. పెద్దగొల్ల మల్లేష్ దక్కించుకున్నారు. చిన్న లడ్డూను కావేరి సత్యనారాయణ రూ.50,001కు సొంతం చేసుకున్నారు. వేలంపాట అనంతరం లడ్డూలను దక్కించుకున్న మల్లేష్, సత్యనారాయణలను అసోసియేషన్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి లడ్డూలను అందజేశారు. కార్యక్రమంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. నిమజ్జన వేడుకల్లో కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు మైపాల్, బాబు, మహేష్, భాను, శివ, సంజయ్, సర్జున్, సందీప్, శ్రీనివాస్‌తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

**ఓసిస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం**
**650 మంది విద్యార్థులతో ట్రాఫిక్ అవగాహన ప్రదర్శన**
**విద్యార్థులతో ముచ్చటించిన ట్రాఫిక్ డీసీపీ కాజల్ సింగ్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి ):** అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన ప్రచారంలో భాగంగా షేక్‌పేట్‌లోని ఓసిస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థుల్లో చైతన్యం పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ కాజల్ సింగ్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో నేరుగా సంభాషించారు. రోడ్డు భద్రత కేవలం ట్రాఫిక్ పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, తోటి వాహనదారుల హక్కులను గౌరవించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా నివారించవచ్చని పేర్కొన్నారు.

**విద్యార్థుల సందేహాలకు సమాధానాలు**

అనంతరం నిర్వహించిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రత, చట్టాలు, వాటి అమలు తదితర అంశాలపై పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థుల సందేహాలకు డీసీపీ కాజల్ సింగ్ ఓపికగా సమాధానాలు ఇస్తూ, సంబంధిత చట్టాలు, వాటి ప్రాధాన్యతను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. బాధ్యతాయుతమైన రోడ్డు ప్రవర్తనతోనే సురక్షిత సమాజాన్ని నిర్మించగలమని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు తాము ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతో పాటు తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

**ప్లకార్డులతో విద్యార్థుల అవగాహన ప్రదర్శన**

ఈ కార్యక్రమంలో సుమారు 650 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సందేశాలతో కూడిన ప్లకార్డులను చేతబట్టి విద్యార్థులు అవగాహన ప్రదర్శన నిర్వహించారు. సురక్షిత ప్రయాణం, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, బాధ్యతాయుతమైన రోడ్డు వినియోగం వంటి అంశాలను విద్యార్థులు తమ ప్రదర్శన ద్వారా ప్రజలకు తెలియజేశారు. విద్యార్థుల చొరవ, ఉత్సాహాన్ని డీసీపీ కాజల్ సింగ్ అభినందించారు. చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించేందుకు అది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.

**పోలీసు, పాఠశాల యాజమాన్యం భాగస్వామ్యం**

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ డి. ధనలక్ష్మి, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ ఉషా కరుమతి, కేంబ్రిడ్జ్ ప్రిన్సిపాల్ శ్వేత, వైస్ ప్రిన్సిపాల్ పునీత, ఇన్‌స్పెక్టర్లు కె. సుమన్, ఎం. రాజేంద్రప్రసాద్, పి. రుక్మిణి, కె.ఎన్. ప్రసాద్ వర్మతో పాటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం అభినందించింది. విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై నిరంతర అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని కోరింది. "ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం.. ప్రాణాలను కాపాడుకుందాం.. సురక్షితంగా ఇళ్లకు చేరుకుందాం.. 'అరైవ్ అలైవ్' అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

**ఓటరు నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలి**
**యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి**




**మొయినాబాద్ :సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** రాబోయే రెండు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పనిచేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొని అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, రాష్ట్ర ఇన్‌చార్జ్ ఖాలీద్, సహాయ ఇన్‌చార్జ్ భవ్య హాజరయ్యారు. జిల్లా పరిధిలోని వివిధ నియోజకవర్గాల్లో యువజన కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జక్కిడి శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ నేతృత్వంలో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.

ఈ నెల 29న హైదరాబాద్‌లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో జాతీయ యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మణిశర్మ ముఖ్య అతిథిగా గిగ్ వర్కర్ల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మొయినాబాద్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లక్ష్మీకాంత్, గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు మహిపాల్ యాదవ్, మహేశ్ గౌడ్, సికిందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు ,

# రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**పంట నమోదు కూడా పూర్తి చేసుకోవాలి.. షాబాద్ మండల వ్యవసాయ అధికారి విజయచంద్ర**

**షాబాద్, సెప్టెంబర్ 21 ( ప్రజాజ్యోతి ):** ప్రతి రైతు తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐడీ) చేసుకోవడంతో పాటు ఆన్‌లైన్ పంట నమోదు (డిజిటల్ క్రాప్ సర్వే) పూర్తి చేసుకోవాలని షాబాద్ మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర సూచించారు. రైతు రిజిస్ట్రేషన్ ద్వారా పంటల కొనుగోళ్లు, ఎరువుల కొనుగోలు, బ్యాంకుల ద్వారా పంట రుణాలు, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, పీఎం కిసాన్ తదితర వ్యవసాయ సేవల ప్రయోజనాలు పొందేందుకు వీలుంటుందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేసే ప్రక్రియలో భాగంగా ఫార్మర్ రిజిస్ట్రీని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.

**సెప్టెంబర్ 22 నుంచి ప్రత్యేక క్యాంపెయిన్లు**

షాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు రైతు రిజిస్ట్రేషన్ ప్రత్యేక క్యాంపెయిన్లు నిర్వహించనున్నట్లు విజయచంద్ర తెలిపారు. రైతులు తమ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) లేదా మీ సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు.

రిజిస్ట్రేషన్‌కు ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ అవసరమని తెలిపారు.

షాబాద్ మండలంలో ఇప్పటివరకు 27,449 మంది పట్టాదారు పాస్‌బుక్ కలిగిన రైతులు ఉండగా, 17,959 మంది రైతులు (67 శాతం) ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నారని చెప్పారు. ఇంకా 9,490 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందని వెల్లడించారు.

**పంట వివరాలను సిబ్బందికి తెలియజేయాలి**

మండలంలోని 25 రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు, సిబ్బంది రైతులు సాగు చేసిన పంటల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారని తెలిపారు. పంట నమోదు ఆధారంగానే పత్తి, మొక్కజొన్న,



కందులు, వడ్లు తదితర పంటల ఉత్పత్తుల కొనుగోళ్లు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. పంట నమోదు సిబ్బంది గ్రామాలకు వచ్చినప్పుడు రైతులు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి, సాగు చేసిన పంట వివరాలను సరిగ్గా తెలియజేసి నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి విజయచంద్ర కోరారు.

# అల్లవాడలో రూ.1.72 లక్షల లడ్డూ

**వేలం పాటలో దక్కించుకున్న తాళ్ల యాదగిరిగౌడ్**
**భక్తితో అన్నప్రసాద వితరణ**



**చేవెళ్ల, సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):** అల్లవాడలో గణనాథుడి లడ్డూ వేలం హోరాహోరీగా సాగింది. భక్తుల సమక్షంలో ఉత్కంఠగా సాగిన వేలం పాటలో లడ్డూ ఏకంగా రూ.1.72 లక్షలు పలికింది. టీమ్ హనుమాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంలో తాళ్ల యాదగిరి గౌడ్ రూ.1,72,000లకు లడ్డూను సొంతం చేసుకున్నారు. భారీ ధరకు లడ్డూ దక్కించుకోవడంతో కార్యక్రమంలో సందడి నెలకొంది. లడ్డూను దక్కించుకున్న తాళ్ల యాదగిరి గౌడ్ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. గణనాథుడి ఉత్సవాల్లో భాగంగా భక్తి కార్యక్రమంతో పాటు అన్నదానం నిర్వహించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, చింతకింది మాణిక్యరెడ్డి, చింతకింది శ్రీనివాస్‌రెడ్డి, సామ నరేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, హరీశ్వర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రాజేష్‌గౌడ్, మల్లారెడ్డి, అరవింద్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, బాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ధనుష్, సందీప్‌గౌడ్, వంశీ, అమరేందర్, అఖిలేశ్వర్, ప్రశాంత్, వినీత్, అభి, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న వనస్థలిపురం ఏసిపి పల్లె,కాశిరెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)** వనస్థలిపురం ప్రశాంత్ నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అన్న ప్రసాద వితరణ దాత హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు,శివ కోటేశ్వరి దంపతుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వనస్థలిపురం ఏసిపి పల్లె కాశిరెడ్డి మండపంలో కొలువై ఉన్న గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేలపాటి రామారావు ఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ కాశిరెడ్డి మాట్లాడుతూ పండుగలు ప్రజల మధ్య బంధాలను బలపరుస్తాయన్నారు. ఇళ్లలో లేదా బయట ఏమైనా శుభకార్యాలు జరిగినప్పుడు మొదటగా పూజలందుకునేది గణనాథుడే అన్నారు. నవరాత్రులు గణపయ్యను నిష్ఠతో కొలిస్తే కోరిన కోరికలు నెరవేరి సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్న వ్యక్తి కడుపు నింపితే ఆ గణపయ్య ఆశిస్సులు మనపై ఉంటాయన్నారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముందుకు వచ్చిన నేలపాటి రామారావుపై స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# ఉప్పల్‌లో మైనర్ బాలికపై లైంగిక దాడి

**తల్లి సహకారంతో బాలికపై లైంగిక దాడి**
**..నిందితుల అరెస్ట్**





**ఉప్పల్ సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి ) :** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటనపై పోలీసులు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో సేకరించిన ఆధారాలు, పత్రాలను పరిశీలించిన అనంతరం నిందితుడు మాలోత్ రవి మేడిపల్లి మైనర్ బాలిక తల్లి శారదతో అక్రమ సంబంధం కొనసాగిస్తూ, బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు, దీంతో బాలిక గర్భం దాల్చినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు ఉప్పల్ ఇన్స్పెక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. ఈ ఘటనకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలిక తల్లి శారదను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఇద్దరినీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. మైనర్ బాలికలపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# 40 ఏళ్లుగా సేవా స్ఫూర్తితో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్



**అల్వాల్, సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** శ్రీనివాసనగర్ కాలనీ, టెంపుల్ అల్వాల్‌లోని శ్రీ బేకరీ సమీపంలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ 40వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 1986లో ప్రారంభమైన ఈ సంఘం నాలుగు దశాబ్దాలుగా యువతను ఏకతాటిపైకి తీసుకువస్తూ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ముందుకు సాగుతోంది. ఈ సందర్భంగా జనసేన పార్టీ 192వ డివిజన్ అధ్యక్షుడు తోట ఫణీందర్ రెడ్డి, తోట వెంకట్ రెడ్డి, ఎస్. నరేందర్ రెడ్డి, కె. సత్యనారాయణ, టి. గిరిబాబు తదితరులు పాల్గొని యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా సంఘం కొనసాగుతూ యువతలో ఐక్యత, సేవా భావం, సామాజిక బాధ్యతలను పెంపొందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 111 జీవో కు తూట్లు.. ఇష్టారాజ్యంగా అక్రమ లేఅవుట్లు

అనుమతులు లేకుండానే ప్లాట్లుగా వ్యవసాయ భూమి
పెద్దమంగళారం రెవెన్యూ పరిధిలో వెలుగులోకి అక్రమ వెంచర్
జేబీఐటీ కళాశాల ఎదురుగా అక్రమ వెంచర్‌పై ఒక న్యాయం.. లేనివారికి మరో న్యాయమా?
మున్సిపల్ కమిషనర్ ఎందుకు స్పందించడం లేదంటూ ప్రశ్నలు






**మొయినాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాల పరిధిలో జీవో 111 నిబంధనల ఉల్లంఘనలపై మరోసారి చర్చ మొదలైంది. నిబంధనలకు విరుద్ధంగా అనధికారిక నిర్మాణాలు, లేఅవుట్లు, రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారం రెవెన్యూ పరిధిలో ఇలాంటి వ్యవహారం వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారింది. పెద్దమంగళారం సర్వే నంబర్ 306/ఏలోని సుమారు 5 ఎకరాల 5 గుంటల వ్యవసాయ భూమిని అవసరమైన అనుమతులు లేకుండానే ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ రికార్డుల్లో భూమి వ్యవసాయ భూమిగానే కొనసాగుతున్నప్పటికీ, అక్కడ లేఅవుట్ తరహాలో రోడ్ల నిర్మాణం జరుగుతున్నట్లు చెబుతున్నారు.

ఇదీ అక్రమ వెంచర్ తీరు..

స్థానికుల సమాచారం ప్రకారం ఈ భూమిలో 25 అడుగుల అంతర్గత రోడ్లు, 30 అడుగుల ప్రధాన రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. వ్యవసాయ భూమిని నివాస స్థలాలుగా మార్చాలంటే నిబంధనల ప్రకారం భూమి మార్పిడి ప్రక్రియతో పాటు సంబంధిత శాఖల అనుమతులు పొందాల్సి ఉంటుంది. అయితే ఈ ప్రక్రియలు పూర్తయ్యాయా లేదా అన్నదానిపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

హైడ్రా ఎందుకు దృష్టి సారించదంటూ ప్రశ్నలు

జంట జలాశయాల పరిరక్షణ, జీవో 111 నిబంధనల అమలుపై ప్రభుత్వం దృష్టి సారిస్తున్న నేపథ్యంలో అనుమానాస్పద లేఅవుట్లపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. హైడ్రా కూడా ఈ ప్రాంతంపై దృష్టి సారించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని పలువురు కోరుతున్నారు. అనుమతులు లేకుండా పనులు జరుగుతున్నట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఇలాంటి లేఅవుట్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనలపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు,

# ప్రజాపాలనలో మహిళలకు రక్షణ లేదా?

**రేవంత్ పాలనలో రాష్ట్రంలో మహిళా భద్రత మంటగలుస్తోంది**
**యువ పారిశ్రామికవేత్త వేధింపుల ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలి**
**సోమవారం జూబ్లీహిల్స్‌లో స్పందించిన బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పాలనతో తెలంగాణలో మహిళలకు రక్షణ లేకుండా పోతోందన్నారు బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి.తాజాగా యువ పారిశ్రామికవేత్త కె.శోభారెడ్డి ఓ వ్యక్తిపై చేసిన వేధింపుల ఆరోపణలను తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని స్పష్టం చేశారామె. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.తన వ్యాపార కార్యకలాపాలకు సంబంధించి అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న సమయంలో,ముఖ్యమంత్రికి సన్నిహితుడిగా చెప్పుకున్న వ్యక్తి గెస్ట్‌హౌస్‌కు రావాలని కోరినట్లు శోభారెడ్డి సోషల్ మీడియా ద్వారా ఆరోపణలు చేసిన విషయమై ఆమె స్పందించారు.రేవంత్ చెప్పుకుంటున్న ప్రజా పాలన అంటే ఇదేనా అని నిలదీశారు.తన వ్యాపారం కోసంముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోరడమే ఒక మహిళ చేసిన తప్పా? అన్న కీర్తిరెడ్డి.. ఆ మహిళ తనకు ఎదురైన అనుభవాన్ని బహిరంగంగా చెప్పుకునే పరిస్థితి కూడా లేకపోతే.. ఇక రాష్ట్రంలో సామాన్య మహిళ పరిస్థితి ఏమిటి?అని కీర్తిరెడ్డి ప్రశ్నించారు.మౌనం సమాధానం కాదు.. సీఎం

మహిళలు, యువ పారిశ్రామికవేత్తలు తమ ప్రతిభతో ముందుకు రావాల్సిన సమయంలో రాజకీయ పరిచయాలు,అధికార ప్రభావం, మధ్యవర్తుల వ్యవహారాలపై ఆరోపణలు రావడం ఆందోళనకరమన్నారు.శోభారెడ్డి చేస్తున్న ఆరోపణలపై సీఎంగా,హోం మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి మౌనంగా ఉండటం సరికాదన్నారు. మహిళా భద్రత అనేది రాజకీయాలకు అతీతమైన అంశమన్న ఆమె.. ఈ విషయంలో ఏ పార్టీకి చెందిన వ్యక్తిపై ఆరోపణలు వచ్చినా నిష్పక్షపాతంగా విచారణ జరగాలన్నారు కీర్తిరెడ్డి.



న్యాయం జరిగే వరకు అండగా.. సాటి మహిళకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉంటుందని కీర్తిరెడ్డి తెలిపారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం స్పందించి, అవసరమైన విచారణ మరియు చట్టపరమైన చర్యలు చేపట్టే వరకు ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కీర్తిరెడ్డి స్పష్టం చేశారు.

# తాటి చెట్టు ఎక్కుతున్న గణపతి

తాటి చెట్టుపై కొలువుదీరిన గణనాథుడు
గౌడ్ సోదరుల వృత్తిని ప్రతిబింబిస్తున్న గణపతి
తాటి చెట్టుపై వినాయకుడి ప్రత్యేక రూపం
హిమాయత్‌నగర్‌లో ఆకట్టుకుంటున్న తాటి చెట్టు గణపతి
గౌడ్ అన్నల ప్రత్యేక ఆలోచనతో గణపతి
తాటి చెట్టుపై దర్శనమిస్తున్న విఘ్నేశ్వరుడు
గౌడ కులవృత్తికి ప్రతీకగా గణపతి



**మొయినాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్‌లో గౌడ్ సోదరులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గౌడ్ ల సంప్రదాయ వృత్తిని ప్రతిబింబించేలా తాటి చెట్టు ఎక్కుతున్న గణపతి రూపాన్ని ఏర్పాటు చేశారు. సాధారణ వినాయక విగ్రహాలకు భిన్నంగా ప్రత్యేకంగా రూపొందించిన ఈ విగ్రహం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంటోంది. తాటి చెట్టుపైకి ఎక్కుతున్న గణపతి రూపాన్ని ఎంతో అందంగా తీర్చిదిద్దారు. గౌడ్ సోదరుల కులవృత్తి, తాటి చెట్టుతో ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తమ వృత్తి సంప్రదాయాలను గణపతి ఉత్సవాల ద్వారా ప్రజలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక రూపాన్ని ఎంపిక చేసినట్లు చెప్పారు. వినాయక చవితి సందర్భంగా హిమాయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఈ గణపతి మండపానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తాటి చెట్టుపై కొలువుదీరిన గణనాథుడిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన గణపతి విగ్రహాన్ని చూసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా ప్రజలు వస్తుండటంతో మండపం సందడిగా మారింది. గౌడ్ సోదరుల వినూత్న ఆలోచనను స్థానికులు గ్రామస్తులు అభినందిస్తున్నారు,

# సభ్యులు రాకున్నా తుతు మంత్రంగా ప్రమాణ స్వీకారం

అలిగిన పాలక మండలి సభ్యుడు
పదవిని తిరస్కరించిన మరో సభ్యుడు

**యాలాల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** యాలాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (గ్రాజూ) నూతన చైర్మెన్ ప్రమాణ స్వీకరోత్సవంలో సభ్యుల అలకతో విచిత్ర పరిస్థితి నెలకొంది. సోమవారం పిఏసీఎస్ చైర్మెన్ గా అనిల్ కుమార్ , వైస్ చైర్మన్ గా నర్సింలు మరియు పాలకవర్గ సభ్యులు పదవీ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగిన కొంచెం సేపట్లోనే పాలకమండలి సభ్యుడు గాండ్ల వీరప్ప తనను సమయానికి పిలువలేదని తాను వచ్చేవరకే పాలకమండలి ప్రమాణ స్వీకారం జరిగి పోవడం తీవ్ర ఆవేదనకు గురిచేసిందని బాధను వ్యక్తం చేశారు. మరో పాలవ మండల సభ్యుడు అమృతప్ప చైర్మన్ పదవి, వైస్ చైర్మన్ పదవి ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ తనకు పదవి వద్దని తిరస్కరించినట్లు సమాచారం. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఉద్యోగి సీఈవో వేణు అనాలోచిత నిర్ణయాల వలన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో కందరగోళం నెలకొందని అగ్గనూరు మాజీ సర్పంచ్ భీమప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్ పరిస్థితిని తీవ్రతరం కాకుండా సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది. కాంగ్రెస్ లో వర్గ విభేదాలు ప్రమాణ స్వీకారం రోజే బయటపడడంతో భవిష్యత్తులో సీనియర్, జూనియర్ నాయకుల్లో అయోమయ పరిస్థితి నెలకొంది. భవిష్యత్తులో ఈ గొడవలు ఎంతవరకు దారితీస్తాయోనని నాయకులు చర్చించుకోవడం కోసమెరుపు.




# ప్రజల చెంతకే వైద్యం

ప్రతి మంగళవారం వైద్య సేవలు
పామెన 8 వ వార్డు కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి



**చేవెళ్ల, సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):** "వైద్యం కోసం గ్రామ ప్రజలు దూరం వెళ్లాల్సిన అవసరం లేదు.. వైద్య సేవలే ఇక మీ చెంతకు వస్తాయి" అని కౌన్సిలర్ ధవల్గారి గోపాల్‌రెడ్డి అన్నారు. వెల్‌స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా ప్రతి మంగళవారం గ్రామంలో ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వార్డు పంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. వైద్యులచే ఆరోగ్య పరీక్షలు, ప్రాథమిక వైద్యం, ఆరోగ్య సమస్యలపై సలహాలు, సూచనలు అందిస్తారని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని గోపాల్‌రెడ్డి కోరారు.

# భూములు కోల్పోయిన రైతులందరికీ న్యాయం చేయాలి

టీజేఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీ సామ నిరంజన్
అసైన్డ్ రైతులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇవ్వాలి



**యాచారం, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన బాధిత రైతులందరికీ న్యాయం జరగాలని టీజేఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీ సామ నిరంజన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. పట్టా భూములకు ప్లాట్లు కేటాయించిన రైతులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇచ్చారని కానీ అసైన్డ్, ఇంక్రోచ్మెంట్ రైతులకు ఇంతవరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటో స్పష్టం చేయాలని అన్నారు. అనర్హులు ఫార్మా భూములపైన పరిహారం పొందారని కారణం చూపుతూ నిజమైన రైతులకు కూడా ఫార్మా ప్లాట్ల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఆపడం సమంజసం కాదన్నారు. త్వరలోనే నాలుగు గ్రామాలలోని అనర్హుల జాబితాను ప్రకటించి ఫార్మా భూములపై పరివారం పొందిన దొంగల నుంచి పరిహారం రికవరీ చేయాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని సర్వే అధికారులతో పొలాల్లో ఫోటోలు దిగిన రైతులందరికీ డాక్యుమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని క్రమంలో భూపాధితుల తరఫున కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# డైరెక్టర్ ఎన్నికల్లో టీఎన్ జీవో యూనియన్ అధికారిక ప్యానెల్ ఘన విజయం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** టిఎన్ జీవో ఎంఏసిహచ్ సొసైటీ లిమిటెడ్ గచ్చిబౌలి లో ఖాళీ అయిన రెండు డైరెక్టర్ పదవులకు నిన్న జరిగిన ఎన్నికల్లో ఈ ఎన్ జి ఓ యూనియన్ అధికారిక ప్యానెల్ అభ్యర్థులు కారం రవీందర్ రెడ్డి మరియు కట్కూరి శ్రీకాంత్ విజయం సాధించారు.మొత్తం 2,107 మంది సభ్యులకు గాను 867 మంది ఓటు హక్కును వినియోగించుకోగా,7 ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయి. కారం రవీందర్ రెడ్డి -- 583 ఓట్లు,కట్కూరి శ్రీకాంత్ -- 302 ఓట్లు,ఎన్నికల అధికారి మోహన్ రావు ఇరువురిని విజేతలుగా అధికారికంగా ప్రకటించారు.ఎన్నికల సందర్భంగా ఉమాదేవి,గోవర్ధన్ రెడ్డి ఈఎన్జీవో యూనియన్ అధికారిక ప్యానెల్‌కు మద్దతుగా తమ అభ్యర్థిత్వాన్ని విరమించుకోవడం విశేషం. ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా ముగిశాయి. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను కె. స్వామిగౌడ్, సుధాకర్,దేవిప్రసాదరావు,మీమిళ్ల రాజేందర్, మారం జగదీశ్వర్,ముజీబ్, ఎం.ఏ.హమీద్ తదితరులు అభినందించారు.

# లంబోదర సేన ఆధ్వర్యంలో ఘనంగా లడ్డూ వేలంపాట లో రూ.66,116కు లడ్డూను దక్కించుకున్న ఉదయ్ కుమార్



**అల్వాల్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ అల్వాల్ జ్యోతినగర్ కాలనీలో లంబోదర సేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదవ రోజు వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన స్వామివారి లడ్డూ వేలంలో ఉదయ్ కుమార్ రూ. 66,116కు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం ఆయన స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా లంబోదర సేన సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. అనంతరం భక్తులు, కాలనీ వాసుల భక్తిశ్రద్ధల మధ్య గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో లంబోదర సేన సభ్యులు జి. హరి ప్రకాష్, బొమ్మరాజు, ఉదయ్ కుమార్, సాయి తేజ, రిత్విక్, సునీష్, వివేకానంద, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. భక్తుల సందడి, గణపతి నామస్మరణల మధ్య నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

# 35 రోజుల విద్యార్థుల పోరాటంతో రేవంత్ సర్కార్ దిగొచ్చింది

పాలిటెక్నిక్ పోరాటానికి ఫలితం... ప్రభుత్వం వెనక్కి..!

డా. మెతుకు ఆనంద్




**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల విలీనం ప్రతిపాదనపై ప్రభుత్వం పునరాలోచన చేయడం హర్షణీయమని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు 35 రోజులుగా శాంతియుతంగా సాగించిన పోరాటం ఫలించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు ఇకపై సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేయడం విద్యార్థులు, అధ్యాపకులకు ఊరట కలిగించే అంశమన్నారు. సాంకేతిక విద్యాశాఖ కమిషనరేట్ (సి టి ఈ), స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎస్ బి టి ఈ టి) వ్యవస్థలు యథాతథంగా కొనసాగడం స్వాగతించదగ్గ పరిణామమని తెలిపారు. డిప్లొమా కోర్సులు, పరీక్షల విధానం, ఏఐసిటిఈ నిబంధనలు, విద్యార్థుల విద్యా భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో ప్రస్తుత విధానాన్ని కొనసాగించాలన్న డిమాండ్లకు ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం విద్యార్థుల ఉద్యమానికి లభించిన ఫలితంగా భావించవచ్చన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పోరాటం చేసిన పాలిటెక్నిక్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులకు డాక్టర్ మెతుకు ఆనంద్ అభినందనలు తెలిపారు. అధ్యాపకులు చేపట్టిన సహాయ నిరాకరణ కార్యక్రమం కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో కీలకంగా నిలిచిందన్నారు. విద్యార్థుల విద్యా హక్కులు, భవిష్యత్తు, ఉద్యోగ అవకాశాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం స్పష్టమైన విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని డాక్టర్ మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు.

# పిఎసిఎస్ డైరెక్టర్ గా చాకలి వెంకటేష్ నియామకం

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పిన మిట్టబాస్పల్లి గ్రామస్తులు



**తాండూరు సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం ఎల్మకన్నా కో అపరేటివ్ సొసైటీ డైరెక్టర్ గా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిట్టబాస్పల్లి గ్రామానికి చెందిన రైతు చాకలి వెంకటేష్ ను నియమించడంతో ఆ గ్రామంలో సందడి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఎంతో శ్రమించిన యువ నాయకుడిని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తించి కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్గా నియమించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తన పైన నమ్మకంతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్గా నియమించడం పట్ల ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి కి ఎల్లకాలం రుణపడి ఉంటారని చెప్పారు. అదేవిధంగా గ్రామానికి చెందిన రైతుల కోసం నిరంతరాయంగా కృషి చేస్తానని చెప్పారు. నాకు డైరెక్టర్ గా రావడానికి కృషి చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు యూత్ కాంగ్రెస్ అదేవిధంగా గ్రామ పెద్దలందరికీ కృతజ్ఞతలు చెప్పారు.

# తాండూరు ఎమ్మెల్యేను కలిసిన పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి:-** తాండూరు మండలం ఎల్మకన్య కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ పట్లోళ్ళ జనార్దన్ రెడ్డి , సోమవారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఎల్మకన్య కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్గా తనపై ఉన్న నమ్మకంతో చైర్మన్గా బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి రుణపడి ఉంటానని చెప్పారు. అదేవిధంగా మండల రైతులందరికీ కూడా అందుబాటులో ఉండి అవసరమైన మేరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మల్కాపూర్ సర్పంచ్ పండరి, కాంగ్రెస్ నాయకుడు కోతి గోపాల్,జగదీశ్,తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం

పోలీస్ కుటుంబాలతో కలిసి పాల్గొన్న ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అదనపు ఎస్పీ రాజేష్ మీనా పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ప్రజలు వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు పండుగల సమయంలోనూ విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. పోలీస్ కుటుంబాలతో కలిసి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.

# లడ్డు వేలం పాటలో 1,17,000 కాలభైరవ ఆలయంలో ఇన్చార్జి పూజల ప్రభాకర్ కు అందజేసిన పంజాల జైహింద్ గౌడ్,



**ఉప్పల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** ఉప్పల్ బగాయతులో గత సంవత్సరం 8 ఎకరాల స్థలంలో నూతన వినాయక కమిటీని ఏర్పాటు చేసుకొని వినాయకుని ఏర్పాటు చేయడం జరిగింది . వినాయక నిమజ్జనం సమయంలో లడ్డువేలం పాటలో పంజాల జైహింద్ గౌడ్ లడ్డు వేలపాటలో 1, 17 000, వేలకు పాడి లడ్డును పొందడం జరిగింది, ఆ నగదు సోమవారము కాలభైరవ ఆలయములో వినాయక విగ్రహం దగ్గర ఆ డబ్బులు ప్రస్తుత అధ్యక్షులు పూజల ప్రభాకర్ కు ఆ నగదును అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా పూజల ప్రభాకర్ మాట్లాడుతూ దేవుడు పంజాల కుటుంబాన్ని ఆశీర్వదించాలని కోరుకున్నారు అలాగే ఆలయ కమిటీ పంజాల కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పూజారి ప్రభాకర్ ఈగ సంతోష్ కమల లక్ష్మణ్ షామీర్పేట వినోద్ రెడ్డి ఆకుల చంద్రమోహన్ ఆలయ అర్చకులు రామకృష్ణ పంతులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# యెన్కెపల్లిలో ముదిరాజ్ సంఘం వినాయకుని దగ్గర అన్నదానం

అన్నదానం మహాదానం.. భక్తులకు అన్నప్రసాద వితరణ

సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ ముదిరాజ్, మత్స్యకార సంఘం అధ్యక్షులు తలారి బిక్షపతి ఆధ్వర్యంలో కార్యక్రమం



**మొయినాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయకుడి సన్నిధిలో భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ ముదిరాజ్, మత్స్యకార సంఘం అధ్యక్షులు తలారి బిక్షపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. అన్నదానం మహాదానమని, భక్తులకు ఆహారం అందించడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఐక్యత, సోదరభావం మరింత పెంపొందుతుందని తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముదిరాజ్ సంఘం సభ్యులు ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలందించారు. ఈ కార్యక్రమంలో యెన్కెపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈదులకంటి కుమార్ ముదిరాజ్‌తో పాటు సుభాష్ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, ప్రేమ్ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, రాము ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం సందర్భంగా నిర్వాహకులను పలువురు అభినందించారు,

# వేలంపాటలో రూ.50,100కు వినాయక లడ్డు దక్కించుకున్న అద్విక



**పరిగి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని బాహార్ పేట మైసమ్మ గుడి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక లడ్డు వేలంపాట సోమవారం ఉత్సాహంగా సాగింది. ఈ వేలంపాటలో పరిగి పట్టణానికి చెందిన సాయి రామ్ తన కుమార్తె అద్విక పేరుతో రూ. 50,100కు లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా అద్విక తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, వినాయక లడ్డును వేలంపాటలో దక్కించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తమ కుమార్తెతో పాటు కుటుంబ సభ్యులందరిపై, అలాగే పరిగి పట్టణ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.
వినాయక భక్తుల హర్షధ్వానాల మధ్య లడ్డు వేలంపాట కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

# ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో అధిష్టానం అవకాశం ఇస్తే ఎమ్మెల్యేగా పోటీకి సై

బి జె పి రాష్ట్ర నాయకులు పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్



**ఉప్పల్, సెప్టెంబర్ 21,ప్రజా జ్యోతి :** బీజేపీ రాష్ట్ర నాయకులు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ బిజెపి ఓబీసీ మోర్చా గీతా సెల్ రాష్ట్ర మాజీ కన్వీనర్,పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఖైరతాబాద్ ప్రస్తుత ఎమ్మెల్యే సభ్యత్వాన్ని హైకోర్టు రద్దు చేసిన సందర్భంగా ఆ సీటుకు బై ఎలక్షన్ లో అధిష్టానం అవకాశమిస్తే పోటీకి సిద్ధం అంటున్న బడుగు బలహీన వర్గాల నాయకుడు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ బిజెపి ఓబీసీ మోర్చా గీతా సెల్ రాష్ట్ర మాజీ కన్వీనర్, సర్దార్ సర్వాయి పాపన్న సేన అధ్యక్షుడు. బీసీ బిడ్డకు అవకాశం కల్పిస్తే తప్పకుండా భారతీయ జనతా పార్టీ నీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తేవడానికి ఈ విజయాన్ని అంకితం చేస్తానని తప్పకుండా విజయాన్ని సాధిస్తానని అని తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులను కార్యకర్తలను అందర్నీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు

# కేసారంలో భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదం

అన్నప్రసాద ప్రభువు గుండాల రాములుకు ఘన సన్మానం..

విఘ్నేశ్వరుడి చిత్రపటం బహూకరణ



**చేవెళ్ల, సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ 13వ వార్డు కేసారంలో భక్తి సందడి నెలకొంది. మాజీ ఎంపీటీసీ గుండాల రాములు ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నప్రసాద కార్యక్రమ నిర్వాహకుడిని చేవెళ్ల మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్‌గౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం విఘ్నేశ్వరుడి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మలపల్లి జనార్ధన్, నాయకులు మద్దెల జంగయ్య, ప్రవీణ్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారం గ్రామంలో ఘనంగా తులాభారం కార్యక్రమం



**తలకొండపల్లి,సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలం చెన్నారం గ్రామ పంచాయతీ పరిధిలో తులాభారం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.గ్రామానికి చెందిన కాల్వ శ్రావ్య రామక్రిష్ణ దంపతుల కుమారుడు చి.యైగ్రీవ నానమ్మ శంకరమ్మ తులాభారం కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సుమలత –వెంకటేష్, భార్గవి – వెంకటేష్, అర్చన – అనిల్ తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా సర్పంచ్ రత్లావత్ రజిత రాజు నాయక్, ఉప సర్పంచ్ నర్సింహ్మ, వార్డు సభ్యుడు బుచ్చిరెడ్డి, మాజీ వార్డు సభ్యుడు నర్సింహ్మ యాదవ్ హాజరయ్యారు. వారితో పాటు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం, జానీ, రమేష్, మహేష్, మల్లేష్, శ్రవణ్, మహేందర్, పర్వతాలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని చిరంజీవి యైగ్రీవకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం భక్తి కార్యక్రమాలు, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు అక్టోబర్ 1 డెడ్‌లైన్

రైతులందరూ వెంటనే నమోదు చేసుకోవాలి

జిల్లా వ్యవసాయాధికారి కవిత



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ సేవలను నిరంతరాయంగా పొందేందుకు రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీ తప్పనిసరిగా పొందాలని జిల్లా వ్యవసాయాధికారి కవిత సూచించారు. జిల్లాలోని రైతులందరూ 2026 అక్టోబర్ 1లోగా ఫార్మర్ రిజిస్ట్రీలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలు, సేవలను పొందేందుకు రైతులకు సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు తమ ఐడీ స్థితిని ఆన్‌లైన్‌లో పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్‌సైట్: ఫ్ట్రజూం:7/శ్రీటతీ.ఖస్త్రతీఱర్ఘుఎ.స్త్రశీఙ.ఱఅ/ఱుతీఎవతీ/తీవస్త్రఱర్‌తీఎ లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోని రైతులు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ), మీ–సేవ కేంద్రం లేదా వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) ను సంప్రదించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లను గడువులోగా పూర్తి చేసేందుకు వ్యవసాయ శాఖ పరిధిలోని క్లస్టర్ల వారీగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కవిత తెలిపారు. రైతులు ఆలస్యం చేయకుండా తమ ఫార్మర్ రిజిస్ట్రేషన్ స్థితిని పరిశీలించుకుని, అక్టోబర్ 1లోగా ఐడీ పొందాలని ఆమె కోరారు.

# రాజకీయ అండదండలతోనే ఇసుక అక్రమ రవాణా



**యాలాల్ సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి** అధికారుల అలసత్వంతో, రాజకీయ నాయకుల అండదండలతో ఇసుకాసురులు నదులను మింగేస్తున్నారని కక్రవేణి కాగ్న పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం యాలాల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్రకృతి సహజ వనరైన ఇసుకను అక్రమ రవాణా చేస్తూ నీటి ఎద్దడికి కారణమవుతున్న అధికారులు ఇకనైనా తమ మొద్దు నిద్ర వీడి అక్రమంగా తరలుతున్న ఇసుకకు అడ్డుకట్ట వేయాలన్నారు. నదుల సహజ సంపదను కాపాడడం కోసం ఐక్యవేదిక ప్రజల పక్షాన నిలిచి ముందుకు సాగుతుందన్నారు. దొంగ యాప్స్ పేరుతో అక్రమ ఇసుక రవాణా చేస్తూ ఉంటే తాము సహించబమన్నారు. అధికారులు ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసి కఠిన నిఘా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. నకిలీ పర్మిట్లు, తప్పుడు వివరాలతో ఇసుక తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక తరలింపు వెనుక ఎవరున్నా, ఎంతటి ఒత్తిళ్లు ఉన్నా అధికారులు విచారణ జరిపి నిజా నిజాలను నిగ్గు తేల్చాలన్నారు. నదులను కాపాడే వరకు తాము నిరంతరం పోరాటం చేస్తూ ప్రతి గ్రామంలో ప్రజలను చైతన్య పరిచే దిశగా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తామన్నారు. గడిచిన నెల రోజులుగా తాము ఈ పోరాటాన్ని కొనసాగిస్తున్నామన్నారు. కలెక్టర్ కు ఈ విషయంపై వినతిపత్రాన్ని అందించడం జరిగిందన్నారు. అక్రమ ఇసుక రవాణా ఇదేవిధంగా కొనసాగితే అనతి కాలంలోనే 500 ఎకరాలు నీటి ఎద్దడిని ఎదుర్కొని 300 నుండి 400 మంది రైతులు రోడ్డున పడే ఆస్కారం ఉందన్నారు. వ్యక్తిగతంగానే కాకుండా పార్టీ పరంగా కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక సభ్యులు ఆశన్న, అనంతయ్య ముదిరాజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భూముల అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి పేదలకు న్యాయం చేయాలి

**దేవాలయ భూములు, 22ఏ జాబితా, ఎఫ్‌టీఎల్ భూముల అంశాలపై చర్యలు తీసుకోవాలని ముకుంద్ నాగేశ్వర్ డిమాండ్**



**పరిగి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** శాసనసభ సమావేశాలు ప్రజా సమస్యలపై విస్తృత చర్చ జరగకుండా ప్రధానంగా భూముల అంశాల చుట్టూ తిరగడం దురదృష్టకరమని తెలంగాణ ఉద్యమకారులు, బీజేపీ నాయకులు ముకుంద్ నాగేశ్వర్ అన్నారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన పలు భూ సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు .ధరణి వ్యవస్థలో జరిగిన అక్రమాలను పూర్తిస్థాయిలో వెలికితీసి పేద ప్రజలకు న్యాయం చేయాలని, గతంలో కాస్తు కాలమ్ తొలగింపు కారణంగా దశాబ్దాలుగా సాగు చేస్తున్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వారికి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వ హయాంలో ఉన్న ముఖ్యమంత్రి, మంత్రులు మాత్రమే కాకుండా గత 20 సంవత్సరాలుగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఎన్నికల అఫిడవిట్లలో పేర్కొన్న ఆస్తులు, ప్రస్తుతం వారి పేర్లపై ఉన్న భూముల వివరాలను కూడా పరిశీలించి ప్రజాక్షేత్రంలో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడిన వారిపై హోదాతో సంబంధం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నిషేధిత 22ఏ జాబితాలో చేర్చబడిన ప్రైవేట్ ఆస్తులను తొలగిస్తామని ప్రభుత్వం ప్రకటించడం స్వాగతార్హమని పేర్కొన్న ఆయన, పరిగి నియోజకవర్గంలోని వేణుగోపాలస్వామి ఆలయం, సంజీవ స్వామి ఆలయాలకు చెందిన భూములపై కూడా సమగ్ర సర్వే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. దేవాలయ భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయని, వాటిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా పరిగి పట్టణ పరిధిలోని కొత్తచెరువు పూర్తి ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) పరిధిలో గతంలో మంజూరైన లేఅవుట్ల అంశాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించాలని ముకుంద్ నాగేశ్వర్ కోరారు. ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో ప్లాట్లు కొనుగోలు చేసిన అనేక మంది మధ్యతరగతి, పేద కుటుంబాలు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనల కారణంగా వారు ఇళు నిర్మించుకోలేకపోవడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో తమ ప్లాట్లను విక్రయించుకునే పరిస్థితి కూడా లేక ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.
లేఅవుట్‌లకు అనుమతులు ఇచ్చిన సమయంలో జరిగిన లోపాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో అమాయకంగా ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలను శిక్షించే పరిస్థితి రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ ప్రాంతంలో అసైన్‌మెంట్ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న పేదల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాల తరహాలోనే కొత్తచెరువు బాధితులకు కూడా ప్రత్యామ్నాయ భూములు లేదా తగిన పునరావాసం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో భూముల పరిశీలన చేపడుతున్న ప్రజాప్రతినిధులు పరిగి నియోజకవర్గంలోని దేవాలయ భూములు, కొత్తచెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతాన్ని కూడా సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని ముకుంద్ నాగేశ్వర్ కోరారు.

# సొసైటీ చైర్మన్‌గా కరుణ అజయ్ ప్రసాద్

**వైస్ చైర్మన్‌గా విష్ణువర్ధన్ రెడ్డి డైరెక్టర్స్ బాధ్యతల స్వీకరణ**
**నూతన పాలకవర్గం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు**

**బషీరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవాంద్గి సొసైటీ నూతన చైర్మన్‌గా కరుణ అజయ్ ప్రసాద్, వైస్ చైర్మన్‌గా విష్ణువర్ధన్ రెడ్డి డైరెక్టర్స్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నవాంద్గి సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధికారులు, డైరెక్టర్ల సమక్షంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ.. బషీరాబాద్ మండలంలో సుమారు 90 శాతం మంది రైతులు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. రైతులకు అవసరమైన సహాయ సహకారాలను సొసైటీ ద్వారా అందించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. రైతుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధితో పాటు రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు చైర్మన్, డైరెక్టర్లతో కలిసి పనిచేస్తామని తెలిపారు. ప్రమాణస్వీకారంలో పాల్గొన్న పాలకవర్గం సభ్యులు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో సొసైటీ అధికారులు సిబ్బంది డైరెక్టర్లు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ సర్పంచ్లు గ్రామ పెద్దలు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు దవాఖానాలో దారుణం
## శవాన్ని పీక్కుతిన్న ఎలుకలు

**వరంగల్ :** వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అమానుషం.. ఫ్రీజర్ లేకపోవడంతోనే ఘోరం. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ తీరుకు అద్దం పడుతూ వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలోగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది.మార్చురీలో భద్రపరిచిన మృతదేహాన్ని ఎలుకలు కొరికి తినడం తీవ్ర కలకలం రేపింది.వరంగల్ జిల్లాకు చెందిన గారె వీరయ్య శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శవపంచనామా మరియు పోస్టుమార్టం నిమిత్తం శనివారం రాత్రి ఆయన మృతదేహాన్ని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆదివారం ఉదయం పోస్టుమార్టం కోసం కుటుంబ సభ్యులు వెళ్లగా, మృతదేహంపై కంటి భాగాలను ఎలుకలు పీక్కుతిన్న ఆనవాళ్లు కనిపించాయి.మార్చురీ గదిలో మృతదేహాలను భద్రపరిచేందుకు కనీస వసతులు, ఫ్రీజర్ సౌకర్యం లేకపోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య లోపం, సిబ్బంది నిర్లక్ష్యంపై స్థానికులు, ప్రజా సంఘాలు మండిపడ్డారు.తక్షణమే ఆసుపత్రిలో ఆధునిక వసతులు, ఫ్రీజర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ప్రాంగణంలో ఆందోళనకు దిగారు.

## హలో ముదిరాజ్ చలో సిరిసిల్ల
## "26"న ముదిరాజ్ సింహ గర్జన మహాసభ

**రాజన్న సిరిసిల్ల :** ఇల్లంతకుంట మండల కేంద్రం లోని మండల ముదిరాజ్ సంఘం లో ఏర్పాటు చేసిన ముదిరాజ్ సొసైటీ కమ్యూనిటీ సభ్యుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఈ నెల 26వ తారీఖున హలో ముదిరాజ్- చలో సిరిసిల్ల ముదిరాజ్ సింహ గర్జన సభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది ఈ సభ ముఖ్య ఉద్దేశం ఆనాటి కాలం నుండి ముదిరాజులు వెనుకబాటు తనానికి మరియు హక్కుల సాధనకు ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్టు రాబోయే కాలాలలో ముదిరాజులను రాజకీయంగా ఉద్యోగపరంగా అవకాశాలను కల్పించడానికి రిజర్వేషన్లు (బీసీ - డి నుండి బీసీ - ఏ) లోకి మార్చాలని , ముదిరాజ్ మత్స్య కారులకు వయస్సు 50"స0!! నిండిన ప్రతి ముదిరాజ్ సభ్యునికి పెన్షన్ వచ్చే విధంగా ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని ముదిరాజుల బాణీని వినిపించడానికి ఈనెల ళి 26న సిరిసిల్ల ముదిరాజ్ సింహ గర్జనరి సభకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలిపారు

## సంజీవ్ గాంధీ నగర్‌లో
## పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద వితరణ

**26 ఏళ్లుగా అత్యంత భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు**

**కుత్బుల్లాపూర్ :** స్థానికనియోజకవర్గంలోని సంజీవ్ గాంధీ నగర్‌లో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని సోమవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు, అసోసియేషన్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ. గత 26 సంవత్సరాలుగా శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా కుట్రలు:
### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు-రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్ :** శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారిబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో సైతం రిజర్వేషన్లు కల్పించాలి,జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు-రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి బీసీలే పునాదిరాళ్లు అని, అలాంటి బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా అగ్రవర్ణాలు కుట్రలు పన్నుతున్నాయని శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ఆరోపించారు. కాచిగూడలో జరిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమావేశానికి మధుసూదనాచారి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మధుసూద నాచారి మాట్లాడుతూ. ప్రపంచాన్ని శాసించేది రాజ్యాధికారం, డబ్బేనని, అవి ఉన్నవారే నేటి సమాజంలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. బీసీలు ఎదగకుండా కులాల వారీగా విభజించి అణగదొక్కుతున్నారని, అందుకు వ్యతిరేకంగా బీసీలంతా ఏకమై ఉద్యామిం చాలని పిలుపునిచ్చారు.

# పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాంలిపిఏసిఎస్ చైర్మన్ బొలుసాని భీమ్ రెడ్డి



**కుల్కచర్ల మండలం సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి)** కులకచర్ల మండలంలోని బండ వెల్కిచర్ల గ్రామంలో పరిగి శాసనసభ్యులు, టి పి సి సి ఎస్ ఐ ర్ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ అందజేసి ముగ్గు వేయించడం జరిగింది, లబ్ధిదారులు అయినటువంటి చెంచు సామాజిక వర్గం చాలా వెనకబడ్డ వారిగా ప్రత్యేకంగా గుర్తించి, ఆర్థిక స్తోమత లేని వారి యొక్క ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే చొరవతో కాంట్రాక్ట్ తో ప్రత్యేకంగా మాట్లాడి స్థానిక నాయకుల ద్వారా గృహ నిర్మాణాలు తొందరగా పూర్తి చేసే విధంగా చూడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మడుగు శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ బొలసాని భీమ్ రెడ్డి , ఏఎంసి చైర్మన్ బిఎస్ ఆంజనేయులు పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, అలాగే మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, సర్పంచులు బక్కని వెంకటయ్య, తిరుపతయ్య, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, అరవింద్, వార్డు సభ్యులు ఐలగారి కృష్ణయ్య, కర్రే వినోద్ కుమార్,డైరెక్టర్లు, ప్రభాకర్, కృష్ణయ్య, భరత్ రెడ్డి డి రాములు, పిట్ల నరేష్ తదితరులు ఉన్నారు...

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా శంకరప్ప ప్రమాణ స్వీకారం

**రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం**





**బషీరాబాద్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా శంకరప్ప సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనతో పాటు సొసైటీ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ శంకరప్ప మాట్లాడుతూ మండలంలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. రైతుల అభివృద్ధి, సంక్షేమానికి మార్కెట్ కమిటీ ద్వారా అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. మార్కెట్ అధికారులు కమిటీ డైరెక్టర్లు ప్రజా ప్రతినిధులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ధారూర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**స్పీకర్ ను కోరిన టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ దావుద్**



**ధారూర్, సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి):** ధారూర్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌ను టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ దావుద్ కోరారు. సోమవారం వికారాబాద్ ప్రజాభవన్‌లో స్పీకర్‌ను కలిసి ధారూర్ గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై వివరించి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు దావుద్ తెలిపారు. అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని, తనవంతు సహకారంతో అవసరమైన నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ధారూర్ అభివృద్ధికి స్పందించిన స్పీకర్‌కు దావుద్ కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీసభ్యులు

**వనపర్తి :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోగల రాజనగరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కుల వివక్షత కారణంగా స్కావెంజర్ను విధుల నుండి తొలగించిన విషయం గురించి కలెక్టర్ కి విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేసిన ప్రభుత్వ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.వనపర్తి మున్సిపాలిటీ రాజనగరం యుపిఎస్ పాఠశాలలో స్కావెంజర్‌గా గత పది సంవత్సరాల జీతాలు లేకుండా కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న ఎస్సీ కులానికి చెందినటువంటి మహిళను ఎలాంటి కారణాలు లేకుండా కుల వివక్షత కారణంగా విధుల నుండి తొలగించడం జరిగింది. విద్యాశాఖకు సంబంధించిన అధికారులు త్వరగా విచారణ చేయాలని డిమాండ్. త్వరగా ఆమెకు మళ్ళీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లాఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పక్షాన తెలియజేస్తున్నాము.ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు చింతకుంట విశ్వం బాబు, మాదారి భోజరాజు జాతీయ మాలల ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ వనపర్తి జిల్లా